01ATP10.qxd:01ATP10.qxd 11/09/22 10:51 PM Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 11 సెప్టెంబర్ 2022 పేజీలు : 04

అభివృద్ధిని చేతల్లో చూపిస్తున్నాం..

- టీడీపీ హయాంలో అంతా మాటల్లోనే..
- ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి

అనంతపురం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త బ్యూరో

సంక్షేమం, అభివృద్ధి అనేవి మా ప్రభుత్వానికి రెండు కళ్లు. కెలుగు దేశం పార్టీ హయాంలో ఇవి మాటలకే పరిమితమైతే జగన్ సీఎం అయ్యాక అభివృద్ధిని చేతల్లో చూపిస్తున్నామని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. శనివారం నగరంలోని 8వ డివిన్‌లో కార్పోరేటర్ సుమతితో కలిసి గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికంగా ఉన్న సమస్యలను ప్రజలతో అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికిచర్యలు తీసుకోవాలని నగర పాలక సంస్థ అధికారులు, సచివాలయ సిబ్బందికి ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనంత మాట్లాడుతూ.. టీడీపీ ఐదేళ్ల పాలనలో ప్రజా ప్రతినిధులు ఆధిపత్యానికే పరిమితమైన జిల్లా కేంద్రాన్ని అభివృద్ధి చేయలేదని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి విషయంలో టీడీపీ ప్రజా ప్రతినిధులు ఏనాడూ చిత్తశుద్ధిగా వ్యవహరించలేదని తెలిపారు. తాము గడపగడపకు వెళ్లి ఎవరిని పలకరించినా ప్రభుత్వం పనితీరు పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు చెప్పారు.

కుట్రలు ప్రజలు తిప్పి కొట్టాలి :

రాయలసీమ అభివృద్ధి కోసం తాగు, సాగునీటి కోసం గతంలో పోరాటాలు జరిగాయని ఎమ్మెల్యే అనంత తెలిపారు. ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు కూడా పెరగాల్సిన అవసరం ఉందన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్రతో సహా మూడు ప్రాంతాలు అభివృద్ధి జరగాలన్నారు. కర్నూలు గతంలో రాజధానిగా ఉండేదని, ఇప్పుడు అక్కడ హైకోర్టును తెద్దామని అనుకుంటే కుట్రలతో ప్రజలను రెచ్చగొడుతున్నారని మండి పడ్డారు.

వ్యక్తిత్వ ధూషణలు మానుకోండి:

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కుటుంబంపై వ్యక్తిగత దూషణలను చంద్రబాబు మానుకోవాలని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి హితవు పలికారు. మీకూ కుటుంబ సభ్యులు ఉన్నారని గుర్తించుకోండి. 40 ఇయర్స్ ఇండస్ట్రీ అంటారు. ఆ అనుభవం రాష్ట్ర అభివృద్ధికి ఏ మాత్రం పనికి రాలేదు. అదే అనుభవంతో ఇతరుల కుటుంబ సభ్యులను ఎలా గౌరవిచాలో తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ వసీం, కమిషనర్ భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత , కార్పోరేషన్ సెక్రెటరీ సంగం శ్రీనివాసులు, పలువురు కార్పోరేటర్లు, వైసీపీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.

పక్కదారి పడుతున్న సబ్సిడీ బియ్యం

- చోద్యం చూస్తున్న అధికారులు..
నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం

ఆత్మకూరు సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

నిరుపేదలను ఆదుకోవాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రభుత్వ చౌక ధాన్యపు డిపోల ద్వారా లబ్దిదారులకు పంపిణీ చేస్తున్న సబ్సీడీ బియ్యాన్ని దళారి వ్యవస్థ రైస్‌మిల్లుల్లో యథేశ్చగా రీసైక్లింగ్‌కు పాల్పడుతోందన్న ఆరోపణలు బలంగానే వినిపిస్తున్నాయి. సబ్సీడీ బియ్యం పంపిణీ పక్కదారి పట్టకుండా చర్యలు చేపట్టాల్సిన సంబంధిత అధికారులు చోద్యం చూస్తుండటం కారణంగా ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతోందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సబ్సీడి బియ్యం రవాణా, పంపిణీపై పటిష్టమైన విధానం కొరవడటంతో దళారీ వ్యవస్థకు కాసులపంట కురిపిస్తోందనే విమర్శలు వినిపిస్తున్నాయి. జిల్లాలోని వివిధ పట్టణాలు, గ్రామాల్లో సైతం మధ్య తరగతి,కొంత ఆర్థికంగా ఉన్న లబ్దిదారుల నుండి సేకరిస్తున్న సబ్సీడీ బియ్యాన్ని దళారులు రైస్‌మిల్లులకు, పౌల్ట్రి వ్యాపారులకు,హోటల్ నిర్వహులకు అధిక మొత్తానికి విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. కోవిడ్ విపత్కర పరిస్థితుల్లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిరుపేదలకు ఉచితంగా బియాన్ని పంపిణీ చేస్తున్నాయి. దీంతో లబ్దిదారుల ఇళ్ళ వద్దకు వెళ్లుతున్న దళారులు ఇంటింటికి తిరిగి రేషన్ బియ్యాన్ని సేకరిస్తున్నారు.రూ 5 నుంచి రూ 10 మధ్యన కిలో చొప్పన కొనుగోలు చేస్తున్నారు.సేకరించిన సబ్సీడీ బియ్యంను దళారీలు రైస్‌మిల్లుల్లో రీసైక్లింగ్ చేసి జిల్లా సరిహద్దు ప్రాంతాల నుండి ఇతర రాష్ట్రాలకు తరలిస్తుండటం నిత్యకృత్యంగా మారింది. అత్మకూరు మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో నిరుపేదలకు అందిస్తున్న సబ్సీడీ బియ్యం పంపిణీపై పర్యవేక్షణ కరువవ్వటంతో దళారి వ్యవస్థ యథేశ్చగా రైస్‌మిల్లులకు చేరుస్తున్నట్లు తెలుస్తోంది. ఇదివరకు లబ్దిదారుల కార్డు నెంబర్‌ను నమోదు చేసుకుని సంతకం పెట్టించుకుని బియ్యం, నిత్యవసర సరుకులను పంపిణీ చేస్తున్న నేపద్యంలో రెండు మూరు రోజులు మాత్రమే సరఫారా చేసే డీలర్లు స్టాక్ అయిపోయిందని చెబుతూ బ్లాక్ మార్కెట్‌కు తరలించిన సంఘటనలు కోకొల్లలు. ప్రస్తుతం బయోమెట్రికి విధానం అమలవుతున్నప్పటికీ దళారీ వ్యవస్థ సంబంధిత అధికారులకు మామూళ్ళను ముట్టచెబుతూ సబ్సీడీ బియ్యంను అక్రమంగా రైస్‌మిల్లులకు తరలిస్తున్నారన్న విమర్శలున్నాయి. మండలం నుండి అక్రమార్కులు లారీలు, ఆటోల ద్వారా సబ్సీడీ బియ్యంను జిల్లా సరిహద్దు ప్రాంతాల ద్వారా ఇతర రాష్ట్రాలకు తరలిస్తుండగా ఈ మధ్య కాలంలో బియ్యంను తరలిస్తున్న ఆటోను పట్టుకుని అక్రమార్కులతో రూ.50 వేలకు లోపాయికారి ఒప్పందం కుదుర్చుకుని మూడో కంటికి తెలియకుండా పోలీసులు ఆటోను వదిలివేశారని, ఇదే క్రమంలో గతంలో మండల కేంద్రంలోని ఓ రైస్‌మిల్లులో సబ్సీడీ బియ్యం రీసైక్లింగ్ అవుతోందని సమాచారం అందుకున్న అప్పటి తహశీల్దార్ తనిఖీ చేయటం అక్కడ బియ్యం లభించటంతో రైస్‌మిల్లు నిర్వాహకుల నుండి మామూళ్ళను దండుకున్నారని పట్టణ ప్రజలు బహిరంగంగానే చర్చించుకుంటుండటం కొసమెరుపు.సబ్సీడీ బియ్యం అక్రమ రవాణాలను నివారించాల్సిన సంబంధిత అధికారయంత్రాంగం మామూళ్ళ మత్తులో తూలుతూ నామమాత్రంగా దాడులను చేపడుతూ చేతులు దులుపుకుంటుండటంతో అక్రమార్కులకు కాసుల పంట కురిపిస్తోందన్నది పలువురి వాదన. ఇప్పటికైనా జిల్లా అధికారయంత్రాంగం స్పందించి సబ్సీడీ బియ్యం అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి పూర్తిస్థాయిలో అడ్డుకట్ట వేస్తూనే మామూళ్ళ మత్తులో తూలుతున్న అధికారులపై శాఖాపరమైన చర్యలకు ఉపక్రమించి అక్రమార్కులు, దళారీ వ్యవస్థకు కళ్ళెం వేసి ప్రభుత్వ లక్ష్యానికి అనుగుణంగా నిరుపేదలకు సబ్సీడీ బియ్యంను అందించాల్సిన అవసరం ఎంతైనావుందని మండల ప్రజలు కోరుతున్నారు.

విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలి

- కొత్తపేట బాలికల పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటిన జిల్లా కలెక్టర్

మొక్కలు నాటుతున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

విద్యార్థుల కరాటేను తిలకిస్తున్న జిల్లా కలెక్టర్

ధర్మవరం క్రైం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరూ మొక్కలను విరివిగా నాటి వాటిని సంరక్షించాలని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం కలెక్టర్ ధర్మవరం పురపాలక పరిధిలోని కొత్తపేటలోగల మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పర్యవరణాన్ని కపాడుకోకపోతే జాతి మనుగడ ఉండదని, కనుక దానిని కాపాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని తెలిపారు. పర్యవరణాన్ని పరిరక్షించుటకు విద్యార్థులు పాఠశాల దశ నుంచే ప్రారంభించాలని, మొక్కలు నాటడంతోపాటు నీరు పోసి పెంచి, పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ఉందని తెలిపారు. ప్రతి ఇంటా, ప్రతి వార్డు, ఖాళీ ప్రదేశాల్లో కూడా విరివిగా మొక్కలు నాటాలని తెలిపారు. అందరూ కాలుష్య రహిత వాతావరణంలో జీవించాలని, భావితరాలకు మనం ఇచ్చే ఆస్తి స్వచ్ఛమైన వాతావరణమే అని తెలిపారు. పర్యవరణ పరిరక్షణను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా తీసుకుని బావితరాల భవిష్యత్తు కోసం విరివిగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు. పర్యవరణంపై విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పర్యవరణ ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లింగం నిర్మల, వైస్ చైర్మన్ భాగ్యలక్ష్మి, పెనుజూరు నాగరాజులు కూడా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిఇఓ మీనాక్షిదేవి, ఎంఇఓ సుధాకర్‌నాయక్, బాలికల పాఠశాల హెచ్ఎం మేరీ కుమారి, బాలుర పాఠశాల హెచ్ఎం పద్మావతి, ఉషోదయ స్కూల్‌కరస్పాండెంట్ చాంద్‌బాషా, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సిసి కొత్తకోటలో మొక్కలు నాటుతున్న జిల్లా కలెక్టర్

పర్యవరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత :

మండల పరిధిలోని సిసి కొత్తకోట గ్రామ పంచాయితీ పరిధిలోని నిమ్మలకుంట గ్రామంలో పర్యవరణ పరిరక్షణ కార్యక్రమంలో భాగంగా చెత్త నుంచి సంపద కేంద్రం వద్ద కలెక్టర్ బసంత్‌కుమార్ మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌డిఓ శివారెడ్డి, ఎంపిడిఓ మమత, తహశీల్దారు నీలకంఠారెడ్డి, ఏపిఓ అనీల్‌కుమార్‌రెడ్డి, సిసి కొత్తకోట సర్పంచు పల్లె విష్ణువర్ధన్‌రెడ్డి, పంచాయితీ కార్యదర్శి మురళీ తదితరులు పాల్గొన్నారు.

నేటి సమాజంలో కరాటే శిక్షణ ఎంతో అవసరం :

నేటి సమాజంలో కరాటే శిక్షణ ఎంతో అవసరమని కలెక్టర్ బసంత్‌కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం పట్టణంలోని మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాలలో కరాటే శిక్షణ కార్యక్రమాన్ని వారు పరిశీలిస్తూ వారి ప్రదర్శనకు ముగ్ధులయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. తమ పిల్లలను చిన్న వయస్సు నుంచే తల్లిదండ్రులు చదువుతోపాటు యోగా, కరాటేను కూడా ప్రోత్సహించాలని తెలిపారు. గత కొన్ని సంవత్సరాలుగా ఈ పాఠశాలలో కరాటే శిక్షణను ఉచితంగా ఇస్తున్న కరాటే మాస్టర్‌ను అభినందించారు. ఈ ప్రదర్శన మల్టీస్టార్ బూడోకాన్ కరాటే అకాడమి మాస్టర్ ఇనాయత్ బాషా ఆధ్వర్యంలో జరిగింది.

సంచార జాతుల పట్ల పోలీసులు బాధ్యతగా మెలగండి

-జిల్లా పోలీసులతో కేంద్ర అభివృద్ధి బోర్డ్ మెంబర్ తుర్కనరసింహులు

పుట్టపర్తి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

సంచార జాతుల పట్ల పోలీసులు బాధ్యతగా వ్యవహరించాలని కేంద్ర, సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖ సంచార జాతుల అభివృద్ధి బోర్డ్ మెంబర్ తుర్క నరసింహులు పేర్కొన్నారు. శనివారం శ్రీసత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తి ఎస్పి కార్యాలయం నందు ఎఎస్పి రామకృష్ణ, ప్రసాద్, ఎక్సైజ్‌సూపరింటెండెంట్ రవికుమార్, జిల్లా పోలీసు అధికారులతో కలసి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జిల్లాలోని జోగిని దేవదాసు వ్యవస్థ గురించి ఆరా తీశారు. ప్రభుత్వాల నుండి వస్తున్న నష్టపరిహారం ఇతర సహాయ గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. సంచార వర్గాల కోసం ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు వారి పిల్లల విద్య, వైద్యం, మొదలైన వాటి గురించి పోలీసులు కూడా బాధ్యతగా వ్యవహరించి వారిని చైతన్య పర్తూ అవగాహన కల్పించాలన్నారు. అటువంటి వారు ఏవైనా చిన్నచిన్న నేరాలకు పాల్పడితే కౌన్సిలింగ్ నిర్వహించి వారు మెరుగైన జీవితాన్ని అవలంభించేలా వారిలో పరివర్తన తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బి డిఎస్‌పి ఉమామహేశ్వర్ రెడ్డి, డిఎస్‌పిలు, సిఐలు, ఎస్ఐలు, ఎక్సైజ్ పోలీసులు పాల్గొన్నారు.

ఎస్‌పి, ఎఎస్‌పిలను కలసి సంచార జాతుల కేంద్ర అభివృద్ధి బోర్డు మెంబర్ తుర్క నరసింహులు

గరుడ వాహనంలో ఊరేగిన చెన్నకేశవస్వామి

ధర్మవరం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

ధర్మవరం పట్టణంలోని శ్రీ లక్ష్మీచెన్నకేశవస్వామి ఆలయ కమిటీ ఆధ్వర యలో శనివారం పౌర్ణమి రోజు సందర్భంగా గరుడ సేవ అలంకరణలో స్వామిని పట్టణ పుర వీధుల గుండా ఊరేగింపు నిర్వహించారు. స్వామి వారిని వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించిన రథంలో స్వామివారికి ప్రత్యేక పూజలు ఆలయ అర్చకులు కోనేరాచార్యులు, మకరందబాబు, భానుప్రకాష్, చక్రధర్‌లు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ దాశెట్టి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ.. తిరుమల తిరుపతి దేవస్థానంలో చేసే సాంప్రదాయ పద్ధతిలో ధర్మవరంలో కూడా ప్రతి నెలా పౌర్ణమి రోజున ఈ కార్యక్రమాన్ని దాతల సహాయ సహకారాలతో నిర్వహిస్తున్నామని, ఇలా నిర్వహిస్తున్నందుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు. దాతల పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించిన తదుపరి సాయం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు పట్టణ పుర వీధులలో, ప్రత్యేక విధ్యుద్దీపాలతో ఎంతో సుందర మానంగా స్వామివారిని, అలంకరించి ఊరేగింపు నిర్వహించారు. ఈ రథోత్సవంలో భాగంగా అన్నమయ్య సేవా మండలి అధ్యక్షులు పోరాళ్ల పుల్లయ్య ఆధ్వర్యంలో బృంద సభ్యులు అన్నమయ్య సంకీర్తనలు భజనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు కుండా చౌడయ్య డైరెక్టర్లు పోరాళ్ల పద్మావతి, అనసూయ, జయలక్ష్మి, సత్రశాల అశ్వర్థ నారాయణ, అజంతా కృష్ణ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనసూయ, జయలక్ష్మి, సత్రశాల అశ్వర్థ నారాయణ, అజంతా కృష్ణ అధిక సంఖ్యలో భక్తాదులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోండి

కుళ్లిపోయిన పంటను పరిశీలిస్తున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

నీట మునిగిన పంటను పరిశీలిస్తున్న దృశ్యం

బొమ్మనహాళ్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

మండల పరిధిలోని గోవిందవాడ గ్రామంలో శనివారం మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు పర్యటించి అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులను పరామర్శించారు. ప్రభుత్వం వెంటనే రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు విలేకర్లతో మాట్లాడుతూ.. అకాల వర్షాలతో నష్టపోయిన వేరుశనగ, మిరప, పత్తి, మొక్కజొన్న పంటలను పరిశీలించి, రాష్ట్రంలో, జిల్లాలో ఎప్పుడూ లేనంత భారీ వర్షాలు రావడం వల్ల రైతులు అప్పుచేసి సాగు చేసిన పంటలు కుళ్లిపోయాయని వారిని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. వేలాదిఎకరాల్లో పంట నష్టపోయిన రైతుల పట్ల ప్రభుత్వం సానుభూతితో గ్రామాల్లోకి అధికారులను పంపి పంట నష్టం అంచనావేసి రైతులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని రైతులు గత మూడు సంవత్సరాల నుంచి వరుసగా పంట నష్టపోతున్నారని, వారిని ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కూలీలు, రసాయనిక ఎరువులు రైతులకు భారంగా మారాయని దీనికి కారణం ప్రభుత్వమే అన్నారు. ఆత్మహత్యలు శరణ్యమని రైతులు మాజీ మంత్రి ముందు ఆవేదన వ్యక్తం చేశారు. అదైర్య పడకండి ప్రభుత్వం నంఉచి పరిహ్యారం అందే వరకు పోరాడుతామని రైతులకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. 64వేల క్యూసెక్కుల నీటిని ఎక్కువ వదలడంతో కదిరి పక్కన ఉన్నటువంటి పట్టాభూములు కూడా నీట మునిగి నష్టపోయినట్లు వారు తెలిపారు. పత్తిపంటకు 40వేలు,వేరుశనగకు 30వేలు ప్రభుత్వం పరిహారం చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోవారితోపాటు మండల కన్వీనర్ బలరామిరెడ్డి, రాష్ట్ర రైతు ఉపాధ్యక్షులు కేశవరెడ్డి, నియోజకవర్గం రైతు అధ్యక్షులు ఎర్రగుంట్ల వెంకటేషులు, మండల యూత్ రైతు అధ్యక్షులు రాము, క్లస్టర్ ఇన్‌చార్జ్ ధనుంజయ, టీడీపీ నాయకులు కేశప్ప, నాగరాజు, సంజప్ప, అప్పారావు, కొత్తపల్లి మల్లికార్జున, సోమనాథ్‌గౌడ్, వన్నూరుస్వామి, రమేష్, దేవేంద్రప్ప, నబిసాబ్, బాషా, రైతులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా మహా పుష్పయాగం

- పాల్గొన్న హ్యూమన్ రైట్స్ కమిషన్ జడ్జి జస్టిస్ డి.సుబ్రహ్మణ్యం

వివరాలు 4లో...

02ATP27.qxd:02ATP27.qxd 11/09/22 10:33 PM Page 1

వైభవంగా శ్రీ లక్ష్మినరసింహుని ప్రాకారోత్సవం

-శ్రీ లక్ష్మినరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు

శ్రీవారి ప్రాకారోత్సవ దృశ్యం

ఉరవకొండ, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ శుభకృత్ నామ సంవత్సరం భాద్రపద పౌర్ణమి శనివారం సాయంత్రం శ్రీవారి ప్రాకారోత్సవం కన్నుల పండువగా వైభవంగా జరిగింది. శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీర్చిన అనంతరం ప్రధానాలయం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుండి పెద్దఎత్తున తరలివచ్చిన భక్తులు కొండపైన శ్రీవారిని కొండకింద శ్రీ ఉద్భవలక్ష్మి అమ్మవార్లను దర్శించుకొని ప్రత్యేక ఆకు పూజలు నిర్వహించి తలనీలాలు సమర్పించి మోక్కుబడులు తీర్చుకోగా భక్తులకు ప్రసాదం పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్, ధర్మకర్తల మండలి చైర్మెన్ యం.అశోక్‌కుమార్, అర్చకులు గుండుస్వామి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సైన్సుఫైర్‌లో విద్యార్థి ఎం.అభిజ్ఞకు ద్వితీయ బహుమతి

- ఉపాధ్యాయబృందం, విద్యార్థిని అభినందించిన పాఠశాల కమిటీ

రాయదుర్గం, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త) : పట్టణంలో ఓబులాచారి రోడ్డు సమీపాన ఉన్న శ్రీ సరస్వతి విద్యామందిరంలో చదువుతున్న విద్యార్థి ని ఎం. అభిజ్ఞ, కడప జిల్లాలోని వివిరెడ్డి నగర్ నందు రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన విజ్ఞాన మేల సైన్స్ ఫైర్‌లో పాల్గొని ప్రతిభ కనబర్చి రా ష్ట్ర స్థాయిలో ద్వితీయ బహుమతి సాధించుకుంది. అఖిల భారత విద్యా సంస్థల న్యూ ఢిల్లీ అనుబంధ సంస్థ శ్రీ సరస్వతి విద్యా పీఠం రాష్ట్రంలో 500 కు పైగా విద్యా మందిరాలు ఉన్నాయి. ఇందులో రాయదుర్గం పట్టణంలో శ్రీ సరస్వతి విద్యా పీఠం .. ఉపాధ్యాయులు విలువలతో కూడిన నాణ్యమైన విద్యను విద్యార్థులకు బోధన రూపంలో విజ్ఞాన వంతులుగా తీర్చి దిద్దుతున్నారు. రాష్ట్ర స్థాయిలో సైన్సు ఫైర్‌లో ప్రతిభ కనబర్చి ద్వితీయ బహుమతి సాధించిన విద్యార్థి ఎం. అభిజ్ఞను పాఠశాల కమిటీ అధ్యక్షులు పోరాళ్ళు ధన్జాన, కార్యదర్శి తుకారం, సహాయ కార్యదర్శి సి. రామాంజినప్ప, కోశాధికారి సాంబమూర్తి, సోమనీలంకర పాఠశాల ప్రధానోచార్యులు రాజేశ్వరి, రమేష్‌లు అభినందించి హర్షం వ్యక్తం చేశారు.

దోమల నివారణకు చర్యలు చేపట్టన సర్పంచ్

ఫాగింగ్ నిర్వహిస్తున్న దృశ్యం

విడపనకల్లు, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : దోమలు వ్యాప్తి చెందకుండా ప్రజలు పరిసరాలను పరిశు భ్రంగా ఉంచుకోవాలని విడపనకల్లు సర్పంచ్ చంద్రశేఖర్ సూచించారు. శనివారం మండల కేంద్రంలో దోమల నివారణకు వీధివీధిన ఫాగింగ్ యంత్రం ద్వారా ఫాగింగ్ చేయించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ సిజనల్ వ్యాధులను దృష్టిలో ఉంచుకుని దోమలు వృద్ధి చెందకుండా జాగ్రత్తలు నివారణ చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే పంచాయతీ క్యాదర్శి మహబూబ్ భాషా పారిశుద్ధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించి దోమల నివారణకు ఫాగింగ్ నిర్వహిస్తున్నామన్నారు,. ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఎక్కడ పడితే అక్క మలవిసర్జన చేయకుండా మరుగుదొడ్లను ఉపయోగించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ చం ద్రశేఖర్, తెదేపా సీనియర్ నాయకులు హనుమంత తదితరులు పాల్గొన్నారు.

ప్రతి సమస్యకు ఆత్మహత్య పరిష్కారం కాదు..!

-ప్రముఖ సైకాలజిస్టు వై.సురేష్‌బాబు

మాట్లాడుతున్న సైకాలజిస్టు వై.సురేష్‌బాబు

ఉరవకొండ, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : ప్రతి సమస్యకు ఆత్మహత్య పరిష్కారం కాదని ప్రముఖ సైకాలజిస్టు వై.సురేష్‌బాబు పేర్కొన్నారు. ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవం సందర్భంగా శనివారం ఆయన ఉరవకొండలో విలేఖరులతో మాట్లాడారు. వై.సురేష్‌బాబు మాట్లాడుతూ బీగాన్ని తెరవడానికి ఒక సరైన తాళం ఎలా ఉంటుందో ప్రతి సమస్యకు ఒక సరైన పరిష్కారం ఉంటుందని పేర్కొన్నారు. ఎక్కువ మంది ఆర్థిక సమస్యలు, పరీక్షలలో ఉత్తీర్ణత సాధించలేదని, అనారోగ్య సమస్యలున్నాయని, ప్రేమలో విఫలమయ్యామని, వైవాహిక, నిరుదో గ్య సమస్యలున్నాయని, షేర్లు, వాపార లావదేవీల్లో నష్టాలు వస్తున్నాయని, వృత్తి రిత్యా ఒత్తిడులను తట్టుకోలేకపోతున్నామని, పంట నష్టపోతున్నామని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని క్షణికావేశంలో ఆత్మహత్య నిర్ణయం తీసుకోవడానికి ముందు తమ సమస్యను పరిష్కంచుకో వడానికిగల మార్గాలను అన్వేషించాలన్నారు. ముఖ్యంగా యువతలో నైపుణ్యం లేక నిర్వీర్యమైపోయి ఆత్మన్యూనత భావానికి గురవుతున్నారన్నా రు. కుటుంబ సభ్యులు తోటి సభ్యుల మాటలను, ప్రవర్ధనను గమనిస్తూ ఉండాలన్నారు. ఎవరైనా ఒంటరితనానికి ఇష్టపడుతున్నా, వారు ఆత్మహత్య లకు సంబంధించిన పదాలను వాడుతున్నా, 40 డిగ్రీల నుండి 60 డిగ్రీలలో తలను వంచి నడుస్తున్న వారిని గమనించి వారికి మానసిక వైద్య నిపుణులచే కౌన్సిలంగ్ ఇప్పించాలన్నారు. ఎవరైనా మానసిక సమస్యలతో బాధపడుతుంటే నిర్లక్ష్యం చేయకుండా సెల్ నంబర్ 80744 25979కు ఫోన్‌చేసి ఉచితంగా సేవలు పొందవచ్చన్నారు.

ఇచ్చిన స్థలాలకు పట్టాలు చూపాలంటూ ఎరుకుల ధర్నా

గుత్తి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : గుత్తి శివారులోని తాడిపత్రిరోడ్డు లోని

గాంధీచౌక్ వద్ద ధర్నా చేస్తున్న దృశ్యం

తమకు ఇచ్చిన ఇంటి పట్టాలకు పట్టాలు చూపాలంటూ శనివారం ఎరుకుల సేవాసంఘం ఆధ్వర్యంలో స్థానిక గాంధీచౌక్ వద్ద ధర్నా నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 728/2 సర్వేనెంబర్‌లో 70 ఎరుకుల కులస్తులను 2010లో రెవెన్యూ అధికారులు పట్టాలు ఇచ్చారన్నారు. అయితే కొత్త తహశీల్దార్ భూకబ్జాదారులకు అండగా నిలుస్తూ తమకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. మాపై దౌర జ్జన్యంగా కేసులు పెడుతున్నారని పేర్కొన్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలుగడంతో సిఐ వెంకటరామిరెడ్డి అక్కడికి చేరుకుని ఆందోళనకారులను పోలీసుస్టేషన్‌కు తరలించారు. ఈ వ్యవహారంపై రెవెన్యూశాఖతో చర్చిస్తామని ఆందోళనకారు లకు సిఐ నచ్చచెప్పారు. కాగా ఈ అంశంపై తహశీల్దార్ మహబూబ్‌బాష మాట్లాడుతూ గుత్తి మున్సిపల్ పరిధిలోని స్థలాలను ఇతర గ్రామీణ ప్రాంతాలైన జక్కలచెరువు, ఇసురాళ్లపల్లి, వీరేపల్లి తదితర గ్రామస్తులకు పట్టాలు ఇవ్వడం కుదరదన్నారు. ఈ వ్యవహారంపై శాఖాపరమైన దర్యాప్తు చేపడతామని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే సహించేదిలేదని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు.

ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబాన్ని ఆదుకోవాలి

-అప్పులు కట్టమని ఒత్తిడి చేసిన వారిని అరెస్టు చేసి శిక్షించాలి

-ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎస్.శివన్న

విలేఖరులతో మాట్లాడుతున్న రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎస్.శివన్న

ఉరవకొండ, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : వజ్రకరూరు మండలం ధర్మపురి గ్రామంలో ఈనెల 8వ తేదీన అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్న రైతు మల్లికార్జున కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఎస్.శివన్న డిమాండ్ చేశారు. శనివారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. రైతుకు 11 ఎకరాల భూమి ఉండగా అందులో వివిధ పంటల సాగుకు అప్పులు చేసి పెట్టుబడి పెట్టగా వివిధ కారణాలతో పంటలు సక్రమంగా పండకపోగా అప్పులు పెరిగి పోయాయన్నారు. ఈక్రమంలో అప్పులు కట్టమైన ప్రైవేటు వ్యక్తుల ఒత్తిడులు అధికంగా కావడంతో జీవనాధారమైన భూమిని విక్రయించినా అప్పులు మాత్రం తీరలేదన్నారు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన మల్లికార్జున పొలంలో పురుగుల మందుతాగి ఆత్మహత్య చేసుకున్నాడన్నారు. రైతును అప్పులు కట్టమని ఒత్తిడి చేసి అతని బలవన్మరణానికి కారణమైన వారిపై కేసులు నమోదు చేసి చట్టపరంగా చర్యలు తీసుకోవడంతోపాటు బాధిత కుటుంబానికి ఇకపై మిగిలిన అప్పులోళ్ల ఒత్తిడులు లేకుండా ప్రభుత్వమే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగస్థుడు చనిపోతే ఎలాగైతే ఆ కుటుంబంలో మరొకరికి ఉద్యోగం ఇస్తారో అదేవిధంగా రైతు చనిపోయిన దృష్ట్య ఆ కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలన్నారు.

స్థానికంగా పరిశ్రమలు ఏర్పాటు చేయాలి

-జీపు జాతలో డీవైఎఫ్ఐ నాయకులు

-సంఘీభావం తెలిపిన యుటీఎఫ్

జీపు జాతలో మాట్లాడుతున్న డీవైఎఫ్ఐ నాయకులు

ఉరవకొండ, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : స్థానికంగా పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని డీవైఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. జిల్లా యువతకు ఉపాధి చూపే పరిశ్రమలు స్థాపించాలని, మూతపడిన పరిశ్రమలను తెరిపించాలని భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా చేపట్టిన జీపు జాత శనివారం మధ్యాన్నం ఉరవకొండకు చేరుకొంది. జాతా స్థానిక క్లాక్ టవర్ కూడళికి చేరుకోగానే సమాఖ్య స్థానిక నాయకులతోపాటు యుటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఆర్.రామప్పచౌదరి, నాయకులు రాజశేఖర్, నాగరాజు, శేఖర్ తదితరులు వారికి సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా డీవైఎఫ్ఐ అధ్యక్ష కార్యదర్శులు బాలకృష్ణ, నరసింహారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శి చరణ్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు పరమేష్, రాష్ట్ర కమిటీ సభ్యుడు రమేష్, జిల్లా సహాయ కార్యదర్శి సిద్దార్థ్ తదితరులు మాట్లాడుతూ జిల్లాలో విస్తారమైన భూములు, సంవృద్ధిగా ఖనిజ సంపద, నీటి సౌకర్యం, అన్ని రకాల వనరులు ఉన్నాకానీ పాలకుల నిర్లక్ష్యం కారణంగా గత 20 సంవత్సరాలుగా ఒక వెయిమందికి ఉపాధి చూపే పరిశ్రమ కూడా నెలకొల్పలేదన్నారు. పట్టణంలో గార్మెంట్స్ పరిశ్రమ ఏర్పాటు చేసి గార్మెంట్స్ హబ్‌గా చేసే ఆలోచన చేయడం లేదన్నారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు చిత్తశుద్ధితో యువత గూర్చి ఆలోచించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ విడుదల చేసి హడావిడి చేస్తోంది తప్ప ఉద్యోగాల భర్తీకు చిత్తశుద్ధితో వ్యవహరించడంలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ స్థానిక నాయకులు హరి, సింహాద్రి, బన్ని తదితరులు పాల్గొన్నారు.

రాయంపల్లిలో వింత వ్యాధితో మృతి చెందుతున్న పశువుల

-రెండు మూడు రోజుల్లోనే 4 పాడి గేదెల మృతి

-పశు సంవర్ధకశాఖ స్పందించాలంటున్న రైతులు

వింత వ్యాధితో మృతి చెందిన పాడి గేదె

ఉరవకొండ, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : మండల పరిధిలోని రాయంపల్లి గ్రామంలో వింత వ్యాధితో పాడి గేదెలు మృతి చెందుతున్నాయి. గడిచిన రెండు మూడు రోజుల్లోనే ఒక్కొక్కటి 30వేల రూపాయల నుండి 50వేల రూపాయల వరకు విలువ చేసే 4 పాడి గేదెలు మృతి చెందడంతో బాధిత రైతులు గోపాల్‌రెడ్డి, ఓంకార్‌గౌడ్, పురుషోత్తం గౌడ్ తదితరులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. గేదెలకు మెడకింద వాపు రావడం కొన్ని గంటలలోపే ఊపిరాడక నోటి నుండి నురగ కక్కుకొని కప్పకూలిపోయి మరణించడం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గేదెల తరహాలోనే కొన్ని ఆవుల్లో కూడా ఈ వింత వ్యాధి లక్షణాలు కనబడుతున్నాయని పశు సంవర్ధకశాఖ వెంటనే స్పందించి గ్రామంలో ప్రత్యేక పశు వైద్య శిబిరం ఏర్పాటు చేసి పశువుల మృతికి కారణాలను నిర్ధారించి వ్యాధి విస్తరించి మరిన్ని పశువులు మృత్యువాత పడకుండా చూడటంతోపాటు మృతి చెందిన గేదెలకు బీమా పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సీనియర్ టిడిపి నేత మృతి

- మాజీ ఎమ్మెల్యే నివాళి

నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే గౌడ్

గుత్తి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : మండలంలోని బేతాపల్లి గ్రామానికి చెందిన టిడిపి సీనియర్ నాయకుడు వెంకటేష్ అకస్మికంగా గుండెపోటుతో మృతి చెందారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ గ్రామానికి చేరుకుని ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఆయన మరణం పార్టీకి తీరనిలోటని ఆయన పేర్కొంటూ కుటుంబసభ్యులకు సానుభూతితెలిపారు. అనంతరం అంత్యక్రియల నిమత్తం 10 వేల రూపాయలను అందచేశారు. వారికి పార్టీఅండగా వుంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి వెంకటశివుడుయాదవ్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పార్టీ కన్వీనర్ బద్రివలి, శ్రీనివాసయాదవ్, మహమ్మద్‌ఆలి, ఎంపిటిసి ధనుంజయ, శ్రీనివాసచౌదరి, యాదవ్, బోయగడ్డ రాముడు, చెన్నేపల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

గుత్తిలో సిపిఐ పోస్టర్లు విడుదల

పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

గుత్తి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ సిపిఐ పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాటం చేస్తోందని ఆ పార్టీ నాయకులు పేర్కొన్నారు. శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఈ సందర్భంగా వారు అక్టోబర్‌లో జరగనున్న 24వ జాతీయ మహాసభల పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున కార్యకర్తలు తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి రామదాసు, సహాయ కార్యదర్శి రమేష్, మధు, షఫి, మాబు, డానియల్, రాజు, నజీర్, వెంకటరాముడు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీరంగాపురం సీనిమాను ఆదర్శించండి

-నిర్మాత నాగరాజు

చిత్రంలో నటినటులు

రాయదుర్గం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : శ్రీ సాయి లక్ష్మీ క్రియోషన్ చిందనూరు విజయలక్ష్మీ సమర్పణతో కళ్యాణదుర్గం నియోజకవర్గం శ్రీరంగాపురం గ్రామ నివాసి నాగరాజు నిర్మిస్తున్న శ్రీ రంగాపురం సీనిమాను ఆధరించాలని నిర్మాత కోరారు. శనివారం రాయదుర్గం నియోజకవర్గం కనేకల్లు మండలం కణిగిరి గ్రామంలో మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నిర్మాత మాట్లాడారు. ఈ చిత్రంలో ఫ్యాక్షన్, సెంటిమెంట్, కామిడిలతో పేక్షకులను ఆకర్షించే విధంగా ఉందన్నారు. హీరో వినయ్ దేశాయ్, పాయల్ ముఖర్జీ, విలన్ సత్యప్రకాష్, జబర్‌దస్త్ క్యారెక్టర్ ఆర్టిస్టిలు సంధ్య ప్రియమణి ముఖ్య భూమిక పోషిస్తున్నట్లు తెలిపారు. ఈ మధ్య కాలంలో తల్లిదండ్రులు పిల్లల చదువుల కోసం హాస్టల్స్ లో ఉంచి చదివిస్తున్నారని.. దీంతో పిల్లలకు తల్లిదండ్రుల పట్ల అప్యాయత ప్రేమ కరువు అవుతున్నాయన్నారు. భావితరాలకు విలువలు తెలుసుకోవడానికే సినిమాను చిత్రికరించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి మాట్లాడుతూ శ్రీరంగాపురం విజయవంతం కావాలని ఆకాంక్షించారు. సినిమా నిర్మాణ సంస్థ హీరో, హీరోయిన్‌లు సిని రంగంలో రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం మార్కెట్ యార్డు చైర్మన్ ఎండ్రకాయల వండ్రప్ప, ఉప సర్పంచ్ రామిరెడి తదితరులు పాల్గొన్నారు. వీక్షించేందుకు, ఫోటోలు తీయడానికి యువతి, యువకులు ఎగబడ్డారు.

సర్వధర్మ ఆశ్రమం ఆధ్వర్యంలో మలయనూరులో ఉచిత వైద్య శిబిరం

మలయనూరులో ఉచిత వైద్య శిబిరంలో రోగులను పరీక్షిస్తున్న డా॥అనూష

కంబదూరు, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : మండల పరిధిలోని మలయనూరు గ్రామంలో సర్వధర్మ ఆశ్రమం -మైసూరు పీఠాధిపతి శ్రీ మమతమ్మ ఆమ్మవారి అధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మలయనూరు గ్రామంలోని వందలాది మందికి డా॥అనూష వైద్యపరీక్షలు నిర్వహించారు. అంతేకాకుండా రోగులకు మధుమేహం, బిపి పరీక్షలు కూడా నిర్వహించి మందులు ఉచితంగా ఇవ్వడంతో పాటు పాటించాల్సిన ఆరోగ్య నియమాలును రోగులకు వివరించారు. ఈ సందర్భంగా డా॥అనూష మాట్లాడుతూ అధిక వర్షాలు కురుస్తున్న సందర్భంలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం మారుమూల గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగమన్నారు. మెడికల్ క్యాంపు ప్రారంభానికి ముందు శ్రీ సద్గురు అన్వరానందబాబా చిత్రపటానికి భక్తులు పూజలు, భజనలు నిర్వహించిన అనంతరం సర్పంచు ఓబన్న మెడికల్ క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 150 మందికి వైద్యపరీక్షలు, నిర్వహించి మందులు ఉచితంగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో సర్వధర్మఅశ్రమ ట్రస్టీ రామచంద్రరావు, కె.సి.అంజనేయులు, మలయనూరు సబ్‌సెంటర్ వైద్య సహాయకులు రోజా, శీనా,గ్రామ పూర్వ సర్పంచు సుదర్శనరెడ్డి, క్యాంపు నిర్వాహకులు లక్ష్మణమూర్తి దంపతులు పాల్గొన్నారు.

పదవీబాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ

రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తున్న దృశ్యం

బెళుగుప్ప, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : బెళుగుప్ప నూతన ఎస్ఐగా రామకృష్ణయ్య శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఇంతకుముందు కర్నూలు 3 టౌన్ పోలీస్ స్టేషన్‌లో వనిచేసేవాడినని, బెళుగుప్ప మండలంలోని అన్ని గ్రామాలలో అసాంఘిక కార్యకలాపాలు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటానని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అందరికీ సమాన న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ రామదాసు, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా జిల్లా రిటైర్డ్ జడ్జి కురుబ కిష్టప్ప జన్మదిన వేడుకలు

రిటైర్డ్ జడ్జి కిష్టప్పను గజమాలతో సన్మానిస్తున్న కురువ సంఘం వైకాపా నేతలు

అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : అనంతపురం నగరంలో జిల్లా రిటైర్డ్ జడ్జి, రాష్ట్ర బిసి కమిషన్ సభ్యులు కురుబ కిష్టప్ప జన్మదిన వేడుకలు ఆయన కార్యాలయంలో శనివారం కురుబ సంఘం నాయకుల ఆధ్వర యంలో ఘనంగా నిర్వహించారు. కురుబ కిష్టప్ప కేక్ కట్ చేసి అందరికీ పంచి పెట్టారు. ఆయన అభిమానులు గజమాలతో బొకేలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కురుబ సంఘం నాయకులు వైకాపా నాయకులు మాట్లాడుతూ.. కురుబ కిష్టప్ప జిల్లా జడ్జిగా పనిచేసిన ఆయన నీతి నిజాయితీ పనిచేసిన గొప్ప మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఆయన సేవలను మెచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రి బిసి కమిషన్ సభ్యులుగా నియమించారన్నారు. బిసిల సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి కూడా తెలిపి ఎన్నో సమస్యలు పరిష్కరించారని ఆయన సేవలను వారు కొనియాడారు. అనంతరం సురక్ష వృద్ధాశ్రమంలో, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అన్నదాన సేవలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నగర మాజీ కార్పోరేటర్ గవ్వల లోక్‌నాథ్, రాప్తాడు నియోజకవర్గ వైకాపా బిసి సెల్ అధ్యక్షులు పసుపుల నరసింహాగౌడ్, ముదిగుబ్బ ఎంపిపి ఆదినారాయణ, రాష్ట్ర రజక కార్పోరేషన్ చైర్మన్ మీసాల రంగన్న, కురుబ సంఘం నాయకులు నరసంపల్లి చిట్రా ఓబులేసు, కురుబ సంఘం నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు, వైకాపా నాయకులు కురుబ కిష్టప్పకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

అర్హులకు భూమి కేటాయింపు...తహశిల్దారు

డి.హిరేహాళ్ సెప్టెంబరు 10 ప్రభాతవార్త

అసైన్‌మెంటు భూమి దరఖాస్తుల పరిశీలనపై అధికారుల సమావేశం

రైతుల ధరఖాస్తుల మేరకు పరిశీలించి అర్హులైన దరఖాస్తు దారులకు మాత్రమే ప్రభుత్వ భూమి పంపిణీ చేయడం జరుగుతుందని తహశిల్దారు బసవకుమార్ తేల్చి చెప్పారు. శనివారం డి.హిరేహాళ్ మండలం మలపనగుడి గ్రామంలో సర్పంచు రుద్రేష్, ఎంపీపీ సలహాదారులు, వైకాపా మండల కన్వీనర్ వన్నూరుస్వామి ఆధ్వర్యంలో అసైన్డ్ భూమికి సంబందించిన గ్రామసభ నిర్వహించిరు. ఈ నేపథ్యంలో తహశిల్దారు మాట్లాడుతూ ప్రభుత్వ భూమి కావాలని పట్టాలు, పాసుపుస్తకాలు మంజూరు కోసం పది మంది రైతులు దరఖాస్తు చేశారని ఆయన తెలిపారు. ఆ పది దరఖాస్తులను పరిశీలించాం గ్రామంలో ఎనిమిది ఎకరాలు ప్రభుత్వ భూమిని గుర్తించడం జరిగిందన్నారు. ఇప్పటికే తాము గుర్తించిన పొలంలో అయిదు మంది రైతులు సాగుచేస్తున్నారని వారు అర్హులా కాదా అన్న అంశాలను పరిశీలిస్తున్నామని తహశిల్దారు చెప్పారు. ఆ కుటంబాల్లో ఏ ఒక్కరికి గతంలో ప్రభుత్వ భూమి పంపిణీ జరిగుంటే అలాంటి వారికి తిరిగి భూమి పంపిణీ, పంట్టాలు, పాసుపుస్తకాలు మంజూరు చేయడం కుదరదని ఆయన చెప్పారు. అంతే కాకుండా భూమి కావాలన్న వారి బియ్యం కార్డులను పరిశీలిస్తామని, ఆ కార్డులో ఉన్నవారికి భూమి ఉన్నా, ప్రభుత్వ భూ పంపిణీ జరిగి ఉన్నా, అలాంటి వారిని అనర్హులుగా గుర్తించడం జరుగుతుందని ఆయన గ్రామ సభలో ఖరాకండిగా చెప్పేశారు. అర్హులైన దరఖాస్తు దారులకు వర్షాధారిత భూమి అయితే అయిదు ఎకరాలు, నీటి పారుదల భూమి అయితే రెండున్నర ఎకరాలు ప్రభుత్వ భూమిని పంపిణీ చేయడం జరేగుతుందని పట్టాలు, పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయనున్నట్లు తహశిల్దారు తెలిపారు. ఈ గ్రామ సభలో ఆర్.ఐ.రామాంజనేయులు, విఆర్ఓలు దేవేంద్ర, వరదరాజులు, గ్రామ సర్వేయర్లు కృష్ణ, వన్నూరుస్వామి, ఆ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మాలక్ష్యం పేదలకు అన్నం పెట్టడమే

- మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి

- టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి రామ్మోహన్ చౌదరి

కంబదూరు, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : దివంగత నేత నందమూరి తారక రామారావు పేరిట గత ప్రభుత్వ హయాంలో పేద ప్రజల కడుపు నింపేందుకు ప్రవేశ పెట్టిన అన్నా క్యాంటీన్లను జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం రాగానే ఆ క్యాంటీన్లను నిర్వీర్యం చేశారని, ప్రస్తుతం పేదల ఆకలి బాధలు తీర్చేందుకు టీడీపీ శ్రేణులు ముందుకు వచ్చి క్యాంటీన్లను ఏర్పాటు చేసి కడుపు నింపుతుంటే వైసీపీ శ్రేణులే దాడులకు దిగడం, ఆపై వారే టీడీపీ వారిపై కేసులు నమోదు చేయడం లాంటి రాక్షసత్వాన్ని చూపుతున్నారని మా లక్ష్యం పేదలకు అన్నం పెట్టడమే అని కళ్యాణదుర్గం మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి రామ్మోహన్ చౌదరి ప్రభుత్వ తీరుపై మండి పడ్డారు. అన్నా క్యాంటీన్ ద్వారా ఒక రోజు పేదలకు అన్నం పెట్టే కార్యక్రమంలో భాగంగా శనివారం కంబదూరు ఎన్టీఆర్ సర్కిల్‌లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ శివన్న అధ్యక్షతన కళ్యాణదుర్గం మాజీ ఎంపిపి మల్లికార్జున, మాజీ మున్సిపల్ చైర్మన్ వైటి.రమేష్, మాజీ ఎంపిపి లక్ష్మినారాయణ, మాజీ సర్పంచు శ్రీరాములు, మాజీ లిడ్‌క్యాప్ డైరెక్టర్ తిప్పేస్వామి, మాజీ వైస్

03ATP10.qxd:03ATP10.qxd 11/09/22 10:30 PM Page 1

నగరంలో పారిశుద్ధ్యం, పచ్చదనం మెరుగునకు అధిక ప్రాధాన్యత

- నగర మేయర్ మహ్మద్ వసీం

మొక్కలు నాటుతున్న దృశ్యం

అనంతపురం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

నగరంలో పారిశుద్ధ్య మెరుగుతోపాటు పచ్చదనం పెంపునకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు నగర మేయర్ మహ్మద్ వసీం పేర్కొన్నారు. నగరంలోని 37వ డివిజన్ పరిధజలో రూ.35 లక్షల వ్యయంతో చేపట్టనున్న డ్రైనేజీ నిర్మాణపు పనులను శనివారం మేయర్ మహ్మద్ వసీం వైసీపీ సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి, డిప్యూటీ మేయర్ వాసంతి సాహజత్య, కమిషనర్ భాగ్యలక్ష్మి, స్థానిక కార్పోరేటర్ అనిల్‌కుమార్‌రెడ్డితో కలిసి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. అదే విధంగా డివిజన్ పరిధిలో చెటు ఉల నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ.. నగరంలో అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి సహకారంతో ప్రతి డివిజన్ పరిధిలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతోందన్నారు. ఇప్పటికే అన్ని ప్రధాన రహదారులను అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అదే విధంగా అన్ని డివిజన్లలో మౌలిక సదుపాయాలు కల్పనకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. డ్రైనేజీలను అభివృద్ధి చేసి పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరిస్తామని మేయర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో కార్పోరేటర్లు ఇషాక్, శ్రీనివాసులు, లీలావతి, లావణ్య, సుజాతమ్మ, నాయకులు కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, చింతకుంట మధు, ఖాజా, యోగి, దాదాఖలందర్, దాదు, గంగాధర్, కుళ్లాయిస్వామి, డీఈ రామ్ రామ్ ప్రసాద్‌రెడ్డితోపాటు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మణిరత్నం కుటుంబానికి ఆర్థిక సహాయం

శింగనమల, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

ఆర్థిక సహాయం అందిస్తున్న బిజెపి నేతలు

మండల పరిధిలోని చిన్నమట్ల గొంది గ్రామంలో ఇటీవల క్యాన్సర్‌తో బాధపడుతూ 17 సంవత్సరాల మణిరత్నం అనే అబ్బాయి మరణించారు. అతని చికిత్స కొరకు ఆ కుటుంబం చాలా ఖర్చు పెట్టి ఆర్థికంగా చితికిపోయిందని విషయం తెలుసుకున్న బిజెపి నేతలు జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు కొనకొండ్ల రాజేష్, బాధిత కుటుంబానికి రూ.10వేలు ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిజెపి ఎస్సీ మోర్చ అధ్యక్షులు సాకే శివశంకర్, సీనియర్ నాయకులు మారెన్న, ఎస్సీ మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శిమిట్టారాజ, మండల అధ్యక్షులు అయ్యన్న, బిజెపి యువ నాయకులు జనగాని కాటమయ్య, ముక్కర ఆదినారాయణ, మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

దంచర్లను పరామర్శించిన దేగల

శింగనమల, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

దంచర్ల ఆరోగ్యం గురించి తెలుసుకుంటున్న దేగల

మండల పరిధిలోని నాగల గుడ్డం గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ దంచర్ల ఆంజినేయులును అనంతపురం తెలుగు దేశం పార్టీ అధికార ప్రతినిధి దేగల కృష్ణమూర్తి ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన దంచర్ల ఆంజినేయులు ఆరోగ్యం విషయంపై అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట టీడీపీ నేతలు కోయగూర పెద్దన్న, లక్ష్మినారాయణ, దేవేంద్ర, శ్రీనివాస్‌నాయక్, సుదర్శన్‌నాయక్, దాల్ విరనారాయణ, ఎం.ఎరిస్వామి,ప్రశాంత్‌కుమార్,చంద్రనాయక్, శివనాయక్ పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తాం

- రజక వృత్తిదారుల సంఘం, సిపిఎం నాయకులు

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

ఐలమ్మ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

చాకలి ఐలమ్మ ఆశయాలను కొనసాగిస్తామని రజక వృత్తి దారుల సంఘం, సిపిఎం నాయకులు పేర్కొన్నారు. శనివారం తెలంగాణ వీరవనిత, సాయుధ తెలంగాణ పోరాటంలో పాల్గొని భూమి కోసం, భక్తి కోసం సామాన్యజనం ఆత్మగౌరవం కోసం నిజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాటం చేసిన మహిళ చాకలి ఐలమ్మ అని ఐద్వా రాష్ట్ర నాయకులు సావిత్రి తెలిపారు. ఎన్నికష్టాలు ఎదురైనా కమ్యునిస్టు పార్టీల అండతో 1940 నుంచి కొనాసగిన తెలంగాణ సాయుధ పోరాటంలో పాల్గొని తన భూమిని దక్కించుకోవడంతోపాటు ఆ రోజుల్లో ఉన్నటువంటి నిరంకుశమైనటువంటి పాలనకు సింహ స్వప్నంలాగా నిలిచినటువంటి గొప్ప పోరాట యోధురాలు చాకలి ఐలమ్మని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ నాయకులు రామిరెడ్డి, సూర్యచంద్ర, రజకవృత్తి దారుల సంఘం నాయకులు లోకనాథ్, రామాంజినేయులు, ఐద్వా జిల్లా కార్యదర్శి రాజేశ్వరి, భాగ్యమ్మ, ఫరీదా, విజయమ్మ, సునంద, రేణుక, రమీజా, వన్నూరప్ప తదితరులు పాల్గొన్నారు

విద్యుత్ సమస్య తలెత్తకుండా చర్యలు

సర్పంచ్ సుగాలి పద్మావతి

అనంతపురం రూరల్,సెప్టెంబర్10ప్రభాతవార్త:

పంచాయితీలోని ప్రజలు ఎవరు విద్యుత్ సమస్యతో ఇబ్బందులు పడకుడదనే ఉద్యశ్యంతో తగు చర్యలు తీసుకుంటున్నమని సర్పంచ్ సుగాలి పద్మావతి పేర్కొన్నారు. రుద్రంపేట పంచాయితీలోని చంద్రబాబు నగర్‌లో విద్యుత్ స్థంభం లేక ప్రజలు ఇబ్బందులు పడుతుండంతో అక్కడ విద్యుత్ స్థంభం మరమత్తు పనులు చేయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో విద్యుత్ సమస్య ఎక్కడా రాకుండ చూడాలని ఎమ్మెల్యే ఆదేశించడంతో ఆయన ఆదేశాల మేరకు పంచాయితీలోని చంద్రబాబునగర్‌లో విద్యుత్ స్థంభం పనులను వెంటనే చేయించి ప్రజలకు విద్యుత్ సమస్య లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

వీధులో విద్యుత్ స్థంభం ఏర్పాటు చేస్తున్న దృశ్యం

ఆర్డిటి సాఫ్ట్‌బాల్ క్లబ్ టోర్నమెంట్ ప్రారంభం

క్రీడాకారులను ఉద్దేశించి మాట్లాడుతున్న అతిథులు క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న దృశ్యం

ఎస్కేయూ, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

మిక్స్డ్ జెండర్ జోన్ 3 అండర్-13 ఆర్డిటి సాఫ్ట్‌బాల్ క్లబ్ టోర్నమెంట్ శనివారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, గుట్టూరులో ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్ ముఖ్య అతిథులుగా శ్రీసాయి ఆర్డిటి స్పోర్ట్స్ డైరెక్టర్ వెంకటేషులు, సీఈఓ సాఫ్ట్‌బాల్ అసోషియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కృష్ణవేణి, ఇన్‌చార్జ్ ప్రదానోపాధ్యాయులు, పిడి రామకృష్ణ, కార్యదర్శి నాగేంద్రలు పాల్గొన్నారు. ఆర్డిటి స్పోర్ట్స్ డైరెక్టర్ పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ.. మారుమూల ప్రాంతాలలో క్రీడాకారుల నైపుణ్యాన్ని వెలికితీయాలన్న ఉద్దేశ్యంతో ఆర్డిటి క్లబ్బులు ఏర్పాటు చేసిందని అదే విధంగామిక్స్డ్ జెండర్ టోర్నమెంట్ వల్ల మగ పిల్లతో పాటు ఆడపిల్లలు కూడా సమాన స్థాయిలో క్రీడలలో రాణించడానికి అవకాశం కలుగుతాయని ఆర్డిటి ఉద్దేశం క్రీడాకారులు ఎక్కువ మంది పాల్గొనాలని స్పోర్ట్స్ కల్చర్ అలవర్చుకోవాలని తెలియజేశారు. మారుమూల గ్రామమైన ఎంతో చక్కగా ఈ టోర్నమెంట్‌ను ఆర్గనైజ్ చేశారని ఆర్గనైజర్‌కు ప్రత్యేకంగా అభినందించారు. సీఈఓ వెంకటేష్ మాట్లాడుతూ.. క్రీడల కోసం ఆర్డిటి సంస్థ అనంతపురంలో జిల్లాలో చేస్తున్న సహాయాన్ని మేము ఎప్పటికీ మర్చిపోమని అదే విధంగా మొదటిసారిగా మా సాఫ్ట్‌బాల్ క్లబ్‌టోర్నమెంట్ జరుగుతున్నాయని ఈ క్లబ్ టోర్నమెంట్‌ల వల్ల మంచి క్రీడాకారులుగా తయారయ్యేదానికి ఇది ఒక అవకాశం అని తెలియజేశారు. ఎంతో చక్కగా ఈ టోర్నమెంట్‌ను ఆర్గనైజ్డ్ చేశరని భోజన వసతిగాని మంచి నీటి సరఫరా చాలా చక్కగా క్రీడాకారులకు కల్పించాలని ప్రత్యేకంగా పిడి కృష్ణవేణిని అభినందించారు. ఈ టోర్నమెంట్‌కు బాలబాలికలు 60 మంది పాల్గొన్నారు. విన్నర్‌గా రొద్దం క్లబ్ రన్నర్‌గా ఓపిరెడ్డి క్లబ్ విజయం సాధించాయి. ఈ టోర్నమెంట్‌కు వ్యాయామ ఉపాధ్యాయులు జయలక్ష్మి, రాధా పాల్గొన్నారు.

అత్యవసర వైద్యసేవల్లో శస్త్రచికిత్సకు ప్రత్యామ్నాయం ఫిజియోథెరిఫీ

- ప్రభుత్వాసుపత్రుల్లో ఫిజియోథెరిఫీ సేవలను మెరుగు పరచండి

పామిడి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

డిసిహెచ్‌స్ జిల్లా అధికారిణి కృష్ణవేణికి విన్నవిస్తున్న డాక్టర్ లక్ష్మిప్రశాంత్.

అత్యవసర వైద్యసేవల్లో శస్త్రచికిత్సకు ఫిజియోథెరిఫీ ప్రత్యామ్నాయంగా పని చేస్తుందని అందువల్ల ప్రభుత్వాసుపత్రుల్లో ఫిజియోథెరిఫీ సేవలను మెరుగు పరచాలని కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సంస్థ రాష్ట్ర కార్యాదర్శి డాక్టర్ లక్ష్మిప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపి పారామెడికల్ బోర్డులో రిజిస్ట్రేషన్ లేకపోవటం ద్వార అనంతపురం జిల్లాలో జరుగుతున్న నియామకాల్లో అభ్యర్థుల ధరఖాస్తులను తిరష్కరిస్తుండటంతో ఫిజియోథెరిఫీ వైద్యులు నష్టపోతున్నారని ప్రభుత్వాలు వెంటనే పిజియోథెరిఫీ వైద్యం అవసరాన్ని గుర్తించి అభ్యర్థుల ధరఖాస్తులను స్వీకరించాలంటూ కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సంస్థ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ లక్ష్మిప్రశాంత్ శనివారం డిసిహెచ్ఎస్ జిల్లా అధికారిణి కృష్ణవేణికి విన్నవించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య రంగంలో పిజియోథెరిఫీకి ప్రత్యేకత ఉందన్నారు. ప్రతి వైద్య విభాగంలో రోగికి వైద్యసేవలందించే క్రమంలో ఫిజియోథెరిఫీ చాలా అవసరమని తెలియజేశారు. ఫిజికల్ థెరిఫీతో నడుము, తల, భుజం, గర్భాశయ థోరాసిస్ నొప్పి, క్యాన్సర్, ఫైబ్రోమైయాల్జియా, కండరాల బలహీనత, ఆస్టియో ఆర్థరైటీస్, ఆస్తమా వ్యాధులకు చికిత్స అందిస్తారని అత్యవసర వైద్య పరిస్థితుల్లో సంక్లిష్టమైన శస్త్రచికిత్సకు ఫిజియోథెరిఫీ ప్రత్యామ్నాయంగా పని చేస్తుందన్నారు. రాష్ట్ర విభజన అనంతరం ఆంధ్రప్రదేశ్ పారామెడికల్ బోర్డులో ఫిజియోథెరిఫీ వైద్యులకు రిజిస్ట్రేషన్ నిలిపివేయటం జరిగిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఫిజియోథెరిఫీకి ప్రత్యేక కౌన్సిల్ ఏర్పాటు, కార్యాచరణ, వాటి అమలులో జాప్యం చేస్తుండటం బాధాకరం అన్నారు. వైద్యరంగంలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఫిజియోథెరిఫీకి ప్రాధాన్యతను ఇస్తూ అభ్యర్థుల ధరఖాస్తులను స్వీకరించి ప్రభుత్వాసుపత్రుల్లో నియామకాలను పెంచాలన్న విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. తెలుగు రాష్ట్రాల్లో వైద్య విద్య రంగం అభివృద్ధికి కౌన్సిల్ ఫర్ సిటిజన్ రైట్స్ సంస్థ కృషి చేస్తుందని డాక్టర్ లక్ష్మిప్రశాంత్ వెల్లడించారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం జోలికి వస్తే ఖబడ్దార్

- జిల్లా ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు

నిరసన తెలియజేస్తున్న జిల్లా ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం జోలికి వస్తే ఖబడ్దార్ అని జిల్లా ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు హెచ్చరించారు. శనివారం అనంతపురం జిల్లా అంబేద్కర్ విగ్రహం దగ్గర జిల్లా ఎస్సీ, ఎస్టీ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం ఏపిరెడ్డి సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరేష్‌కుమార్ రెడ్డి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ రద్దు చేయాలని పత్రికా ప్రకటన ఇవ్వడం జరిగింది.

దానికి నిరసనగా జిల్లాలో ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ సంఘాలు అన్ని కలిసి నగరంలో స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్టును రక్షించుకుందాం,చట్టానికి వ్యతిరేకంగా మాట్లాడిన రెడ్డి సంఘం నాయకులను అరెస్టు చేయాలి అనే నినాదాలు ఇవ్వడం జరిగింది. అదే విధంగా ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. నరేష్‌కుమార్‌రెడ్డి ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్టు గురించి తప్పుగా మాట్లాడడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు మరోసారి చేస్తే రాబోయే రోజుల్లో అతని ఇంటిని కూడా ముట్టడిస్తామని, రెడ్డి సంఘం నాయకులపైన వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లాలోని ఉన్న ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు అందరూ కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు డా.చిన్నోళ్ల తిరుపాల్, జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ మెంబర్, నేరమెట్ల ఎల్లన్న ఎస్సీ, ఎస్టీ ఫోరం చిన్న పెద్దన్న ఏపి ఎమ్మార్పిఎస్ చిన్న ఆంజినేయులు అప్పా టీం, మాల మహానాడు ఓబులేసు, కాంగ్రెస్ శంకర్; బికెస్ ఆనంద్, బివిఎస్ మురళీ, బండారు కుళ్లాయప్ప, ఎస్సీ ఎస్టీ సంరక్షణ సమితి, డివిజన్ విజిలెన్స్ మెంబర్స్ పోలవీర, పుల్లయ్య, మద్దెల చెరువు మల్లీ, ఎస్సీ, ఎస్టీ ప్రజా సమైఖ్య, మండల రమేష్ విసికె, సాకే బాలపెద్దన్న జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ మెంబర్ నాగభూషణం, బిఎస్ఎస్ మినుగ రామాంజినేయులు ఎస్సీ, ఎస్టీ ఫోరం ఓబులపతి, అప్పా టీం బండారు చంద్ర , ఎమ్మార్పిఎస్ ముత్యాలమ్మ ఎరుకల మహిళా సంఘా రాళ్లపల్లి చంద్రశేఖర్, తూముచర్ల నరసింహా, ఏపి ఎమ్మార్పిఎస్, మందల పక్కీరప్ప, బానసి శీన, జయప్రకాష్, ఎమ్మార్పిఎస్ గడ్డము ముత్యాలు మాల మహానాడు వెంకటాపురం హనుమంతు, శివగంగాధర్, ఎంఎస్ఎఫ్ నగేష్, సుదర్శన్, కొరపాడు, రమణ, బండమీదపల్లి భాస్కర్, సత్యమయ్య, దిలీప్‌కుమార్, మరూరు నరేష్, కిష్ట, సంపత్‌కుమార్, సాకే చిరంజీవి ఎరుకుల సంక్షేమ సంఘం, ముసలన్న, కెవిపిఎస్ వెంకటేష్, సుబ్బరాయుడు, దివాకర్, అరవింద రమేష్, తదితరెస్సీ, ఎస్టీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

ప్రతి ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి

- ప్రిన్సిపాల్ డాక్టర్ సదాశివరెడ్డి
- బిఈడి కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు

ఫ్రెషర్స్‌డేలో పాల్గొన్న విద్యార్థులు అధ్యాపకులు

ఎస్కేయూ, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

శ్రీకృష్ణదేవరాయ యూనివర్సిటీ ఎడ్యుకేషన్ కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జూనియర్ విద్యార్థులు సీనియర్ విద్యార్థులకు ఘనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ప్రిన్సిపాల్ డా.సదాశివ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థిగా ఉండాలన్నారు. అనంతరం నూతన అంశాలను అధ్యయనం చేస్తూ.. విద్యార్థులకు బోధించాలన్నారు. నిత్య విద్యార్థిగా ఉండకపోతే బోధనలో వెనుకబడి పోతామన్నారు. ఫ్రెషర్స్‌డే కార్యక్రమం సందర్భంగా బిఇడి కళాశాలలో సుందరంగా అలంకరించారు. ఈ సందర్భంగా జూనియర విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో బిఇడి కళాశాల అధ్యాపకులు డా.రాముడు, రామకృష్ణారెడ్డి, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు

వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారు

మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త

వైకాపా ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని వడ్డెర కార్పోరేషన్ మాజీ చైర్మన్ తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి దేవళ్ల మురళీ అన్నారు. శనివారం అనంతపురం నగరంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాజధాని కోసం భూములు త్యాగం చేసిన రైతులను విశాఖకు రావద్దు అనే హక్కు వైకాపా నాయకులకు ఎక్కడిది అని ఆయన సూటిగా ప్రశ్నించారు. రాజధాని రైతులు శాంతియుత వాతావరణంలో నిరసన తెలుపుతుంటే వైకాపా నాయకులకు కడుపు మంట ఎందుకని ప్రశ్నించారు. రాష్ట్ర వ్యాప్తంగా వైకాపా పాలనపై తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని ఇదే వ్యతిరేకత వైకాపా ప్రభుత్వం నిర్వహిస్తున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో బయటపడిందన్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంచపు వెంకటేష్, తెలుగు యువత అధికార ప్రతినిధి జరిపిటి పరుశురామ్, ఐటిడిపి శివ, వెంకట్ నారాయణ పోలన్న తదితరులు పాల్గొన్నారు.

పిఎబిఆర్ 8 టీఎంసీల నీరు నిల్వ చేయండి

- ప్రజల భవిష్యత్తు అవసరాలను గుర్తించండి
- సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్

అనంతపురం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త బ్యూరో

సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్

జిల్లాలోని పెన్నోహోబిళం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు చేరుతున్న వరద నీటిని సంబంధిత అధికారులు వృథాగా విడుదల చేస్తున్నారని భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని కనీసం 8 టీఎంసీల నీటిని నిల్వ ఉంచాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ అన్నారు. ఈ మేరకు శనివారం మీడియాకు ఓ ప్రకటన విడుదల చేశారు. పిఎబిఆర్ నుంచి నీరు వృథాగా పోకుండా నిల్వ ఉంచడానికి జిల్లా కలెక్టర్ చొరవ చూపాలని సూచించారు. 11 టీఎంసీల నీటిని నిల్వ చేయడానికి పిఎబిఆర్‌లో సామర్థ్యం ఉన్నా ఆదిశగా చర్యలు చేపట్టకుండా ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు మొద్దు నిద్ర పోతున్నారని ఘాటుగా విమర్శించారు. వేసవి కాలం ముందున్నదని జిల్లా ప్రజల నీటి అవసరాన్ని గుర్తించుకోవాలన్నారు. పిఎబిఆర్‌కు తుంగభద్ర నుంచి నీటిని విడుదల చేస్తున్నారన్నారు. గతంలో పెన్నా నదికి వరద నీరు అధికంగా చేరేదని అయితే కర్ణాటకలో పెన్నానదిపై అక్రమంగా ప్రాజెక్టులను నిర్మించడంతో పిఎబిఆర్‌కు నీటి తరలింపు తగ్గిపోయిందన్నారు. పిఎబిఆర్ డ్యాంలో 80 శాతం నీటి నిల్వ చేశారని, పిఎబిఆర్‌లో కేవలం 5 టీఎంసీలు మాత్రమే నిల్వ చేశారని ఆరోపించారు. 11 టీఎంసీల పూర్తి సామర్థ్యం కలిగిన పిఎబిఆర్‌లో 8 టీఎంసీల నీటిని నిల్వ చేసే సామథ్యం ఉన్నప్పటికీ 3 టీఎంసీల నీటిని అధికారులు వృథాగా విడుదల చేయడం సరికాదన్నారు.

తమ అమూల్యమైన ఓటును వేసి గెలిపించండి

- వైకాపా ఎమ్మెల్సీ అభ్యర్థి రవీంద్రారెడ్డి

ఓట్లను అభ్యర్థిస్తున్న రవీంద్రారెడ్డి

అనంతపురం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త బ్యూరో

పట్టణంలోని పలు ప్రైవేట్ కళాశాలలను శనివారం వైఎస్ఆర్ సిపి పశ్చిమ రాయలసీమ పట్టభద్రుల శాసనమండలి అభ్యర్థి వెన్నపూస రవీంద్రారెడ్డి సందర్శించి గ్రాడ్యుయేట్లను కలిసి తమకుమద్దతు ఇచ్చి ఓట్లు వసి గెలిపించాలని కోరారు. 2019 అక్టోబర్ 31వ తేదిలోపు డిగ్రీ కానీ డిగ్రీకి సమానమైన డిప్లమో పూర్తి చేసిన వారు ఓటరుగా నమోదు చేయించుకుని, 2022 అక్టోబర్ 1వ తేది నుంచి నవంబర్ 7వ తేది వరకు గ్రాడ్యుయేట్ ఓటర్ నమోదు ప్రతి ఒక్క తహశీల్దారు, ఆర్డిఓ కార్యాలయంలో జరుగుతుందని గ్రాడ్యుయేట్ వ్యక్తులందరూ తమ ఆధార్‌కార్డులను జిరాక్స్ కాపీలను తీసుకుని తప్పక నమోదు చేయించుకోవాలని వారికి విజ్ఞప్తి చేశారు. అలాగే మీ అమూల్యమైన మొదటి ప్రాధాన్యత ఓటును తనకు వేసి అఖండమైన మెజార్టీతో గెలిపించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. రాయలసీమ అభివృద్ధికై తాను నిరంతరం పాటుపడతానని తనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని కోరారు.

అంగన్‌వాడీ ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్

ఓబుళదేవరచెరువు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

మండలంలోని ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసినట్లు కదిరి పడమర ఐసిడిఎస్ సూపర్ వైజర్ జయమ్మ ఒక ప్రకటనలో తెలియచేశారు. మండలంలోని మల్లెలవాండ్లపల్లి, వీరప్పగారిపల్లి, నాయనాకోటతాండా-2లో మొత్తం 3 మిని అంగన్‌వాడీ కార్యకర్త పోస్టు, లింగాలవారిపల్లి, గాజుకుంటపల్లి గ్రామాలలో హెల్పెర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. అర్హత, ఆసక్తి ఉన్న అభ్యర్థులు ప్రకటన వెలువడి 7 రోజులలోగా దరఖాస్తు చేసుకొవాలని, తమ దరఖాస్తులను ఐసిడిఎస్ కదిరి పడమర ప్రాజెక్టులో అందచేయాలన్నారు. మరిన్ని వివరాలకు 9000110752 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

గ్రామంలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు: సర్పంచ్ సుగాలి పద్మావతి

పగిలిన పైపులకు మరమత్తు పనులు చేయిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్,సెప్టెంబర్10ప్రభాతవార్త:

పంచాయితీలోని ప్రజలు ఎవరు తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడకుడదనే ఉద్యశ్యంతో తగు చర్యలు తీసుకుంటున్నమని సర్పంచ్ సుగాలి పద్మావతి పేర్కొన్నారు. రుద్రంపేట పంచాయితీలోని చంద్రబాబు నగర్‌లో తాగునీరు పైపులైన్ పగలడంతో పగిలిన పైపులైన్ మరమత్తులు చేయించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో తాగునీటి సమస్య ఎక్కడా రాకుండ చూడాలని ఎమ్మెల్యే ఆదేశించడంతో ఆయన ఆదేశాల మేరకు పంచాయితీలోని చంద్రబాబునగర్‌లో పైపులైన్ పగలడంతో పగిలిన పైపులైన్ పనులను వెంటనే చేయించి ప్రజలకు తాగునీటీ సమస్య లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

భరత్ చంద్రను ఘనంగా సన్మానించిన జనసేన పార్టీ

- భరత్ చంద్ర భవిష్యత్‌లో మరిన్ని పథకాలు సాధించాలి,
- పెండ్యాల శ్రీలత,పెండ్యాల హరి.

స్టాప్‌బాల్ క్రీడాకారుడు భరత్ చంద్రను సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్,సెప్టెంబర్10ప్రభాతవార్త:

అంతర్జాతీయ ఏషియన్ స్టాప్‌బాల్ పోటీలో విజేతగా నిలిచిన భరత్ చంద్రను జనసేన పార్టీ మహిళా విభాగం కార్యాలయంలో శనివారం జనసేన పార్టీ రాయలసీమ మహిళా విభాగం ప్రాంతీయ కమిటీ ఆధ్వర్యంలో పెండ్యాల శ్రీలత, జిల్లా నాయకులు పెండ్యాల హరి అభినందన,సన్మాన సభ ఏర్పాటు చేసి భరత్ చంద్రను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జపాన్‌లో జరిగిన ఏషియన్ స్టాప్‌బాల్ పోటీల్లో జిల్లా కేంద్రం నుంచిపాల్గొన్ని విజేతగా నిలిచిన భరత్ చంద్రకు జనసేన పార్టీ తరుపున అభినందనాలు తెలుపుతున్నామన్నారు. భరత్ చంద్ర జపాన్‌లో జరిగిన ఏషియన్ స్టాప్‌బాల్ పోటీల్లో పాల్గొన్ని విజేతగా నిలిచి కాంస్య పథకంను సాధించి,దేశానికి, రాష్ట్రనికి,జిల్లాకు ఎంతో ఖ్యాతిని తెచ్చాడనన్నారు. జనసేన అధ్యక్షునికి క్రీడాకారులంటే ఎంతో అభిమానం వారిలో ప్రతిభను గుర్తించి ఎప్పుడు ప్రోత్సహిస్తూనే ఉంటారన్నారు. స్టాప్‌బాల్ క్రీడాకారుడు భరత్ చంద్రకు జనసేన పార్టీ,మా కుటుంబ సభ్యుల తరుపున అభినందనలు

06ATP13.qxd:06ATP13.qxd 11/09/22 10:31 PM Page 1

గడపగడప ద్వారా ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించేందుకు కృషి -ఎమ్మెల్యే

ఎమ్మెల్యేకు సన్మాన దృశ్యం

అమరాపురం, సెప్టెంబర్ 10 (ప్రభాతవార్త)
మండల పరిధిలో వలస గ్రామ పంచాయతీ వీరపసముద్రం గ్రామం నందు శనివారం గడపగడకు మన ప్రభుత్వ కార్యక్రమం ఎమ్మెల్యే డా. తిప్పేస్వామి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేతోపాటు జెడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, ఎంపిపి కెంకెర ఈరన్న, వైఎస్ ఎంపిపిలు కృష్ణమూర్తి, లలితమ్మ, వక్కలిగ కార్పొరేషన్ డైరెక్టర్ వీరకేత రాయప్ప, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు నాగేంద్రప్ప, స్థానిక సర్పంచ్ నాగేవేణి జితేంద్రలు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గడపగడకు మన ప్రభుత్వం ద్వారా ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించడానికి కృషి చేస్తున్నట్లు రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి నవరత్నాల ద్వారా ఆదుకుంటున్నట్లు ఆయన వివరించారు. గ్రామంలోని ప్రతి కుటుంబానికి సీయం జగన్ సంక్షేమ పథకాలు అందించే కార్యక్రమాన్ని చేపట్టారని.. ఇందుకు సంబంధించిన బుక్ లెట్లను ప్రతి ఇంటికి వెళ్లి అందజేశారు. అదే విధంగా గ్రామంలోని ప్రధాన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక సహాక సంఘం అధ్యక్షులు చిక్కన్న, స్కూల్ కమిటీ చైర్మన్ శివలింగప్ప, వీరపసముద్రం డీలర్ రంగస్వామి, డీలర్ దాసన్న, కార్పోరేషన్ డైరెక్టర్ గగణ, డీలర్ల సంఘం అధ్యక్షులు శివకుమార్, ఉపాధ్యక్షులు మంజునాథ్, ఉప్పర్ల పల్లి శివన్న, తిప్పేస్వామి. జెకె.మూర్తి, నాగరాజు పాల్గొన్నారు.

ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు -ఎమ్మెల్యే

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త
ప్రజల వద్దకే సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని టైలర్స్ కాలనీ-2 సచివాలయం పరిధిలో (23వవార్డు) శనివారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరిని పలకరించారు. మూడేళ్ల పాలనలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా వచ్చిన మొత్తాన్ని వివరించారు. అదేవిధంగా వృద్ధులకు ఫించన్లు అందుతున్నాయా, అర్హులందరు సంక్షేమ పథకాలు పొందుతున్నారా అని అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధిని వివరించడంతో పాటు వార్డులో సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు ఏవైనా వుంటే పరిష్కరించాలని ఆయన అధికారులకు తెలియచేశారు.

పథకాల గురించి వివరిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి

ఈ కార్య క్రమంలో వైకాపా నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే జగనన్న ప్రభుత్వ లక్ష్యం-ఎమ్మెల్యే

మహిళలతో ఎమ్మెల్యే వైవిఆర్ మాట్లాడుతున్న దృశ్యం

గుత్తి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త
రాష్ట్రంలో ఆర్థికలోటు వున్నప్పటికి ప్రజాసంక్షేమమే లక్ష్యంగా వారి అభ్యున్నతికి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న ఘనత జగన్ నాయకత్వంలోని వైకాపా ప్రభుత్వానికి దక్కుతుందని ఎమ్మెలే ్యే వై.వెంకటరామిరెడి పేర్కొన్నారు. శనివారం గడవగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, కౌన్సిలర్ అశ్వరాముడు, ఎంపిటిసి విశాలాక్షిల ఆధ్వర్యంలో 18వవార్డులో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన ప్రభుత్వం అమలు చేస్తున్న ఇంటికి నేరుగా ఫించన్, విద్యాదీవెన, చేయూత, రైతుభరోసా, తదితర అంశాలపై ప్రస్తావించి వారికి వివరించారు. భవిష్యత్తులో వైకాపా ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కా ర్యక్రమంలో వైకాపా ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డి, పట్టణ కన్వీనర్ హుసేన్‌పీరా, కౌన్సిలర్లు వరదరాజులు, వెంకటరమణ, నజీర్, జిల్లా నాయకులు క్రషర్ మధుసూదన్‌రెడ్డి, రాజ్‌కుమార్‌రెడ్డి, సివి రంగారెడ్డి, బేడల వెంకటరాముడు, రంగస్వామి, చంద్రశేఖర్‌రెడ్డి, అశ్వనాగప్ప, పెద్దమారెన్న, మారేష్, చిన్నమారెన్న, బషీర్, డిష్ అన్వర్, బ్రహ్మేంద్రకుమార్, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత - కలెక్టర్ బసంత్‌కుమార్

బత్తలపల్లి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త
ఆధునిక ప్రపంచంలో పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని కలెక్టర్ బసంత్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం మండలంలోని సంజీవపురం గ్రామంలో చెత్తనుండి సంపద తయారీ కేంద్రంలో మెక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో కాలుష్యం కోరలు చాచి మానవ మనుగడకు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని అందరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడటంతో పాటు కాలుష్య రహిత గ్రామాలను నిర్మిస్తే మన భావితాల వారికి గొప్ప సంపదను ఇచ్చిన వారమవుతామన్నారు. ప్రతి ఒక్కరూ ఇంటి సమీపంలో మొక్కలు నాటుకోవాలన్నారు. ఈ ప్రదేశంలో మెక్కలు బాగా నాటారని, ఇంకా మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. అనంతరం లింగారెడ్డిపల్లి గ్రామంలో నెలకొన్న సమస్యలను జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుర్రం వనజ శ్రీనివాసరెడ్డి, సర్పంచు కమతం వరలక్ష్మి, డిఎల్‌డిఓ శివారెడ్డి, డిఎల్‌పిఓ విజయకుమార్, తహశీల్దార్ యుగేశ్వరీదేవి, ఎంపిడిఓ సాయి మనోహర్, ఏపిఓఆడెప్ప, పంచాయితీకార్యదర్శి పుణ్యచరిత, వైకాపా నాయకులు కమతం ఈశ్వరయ్య, గుర్రం నరసింహారెడ్డి సంజీవు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న కలెక్టర్ బసంత్‌కుమార్

కన్నుల పండువగా మహా పుష్పయాగం

- పాల్గొన్న హ్యూమన్ రైట్స్ కమిషన్ జడ్జి జస్టిస్ డి.సుబ్రహ్మణ్యం

మహాపుష్పయాగం నిర్వహిస్తున్న వేద పండితులు

అనంతపురం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త బ్యూరో
లోక కళ్యాణార్థం, విశ్వశాంతి కోసం ప్రతినిత్యం యజ్ఞ యాగాదులు , కళ్యాణ మహోత్సవాలు మొదలగునవి నిర్వహించడం వల్ల ప్రజలు, పశు పక్షాదులు ఆనందంగా ఉంటాయని ఆంధ్ర ప్రదేశ్ హ్యూమన్ రైట్స్ కమిషన్ జస్టిస్ డి.సుబ్రహ్మణ్యం అన్నారు. శనివారం సాయిట్రస్టు ఆధ్వర్యంలో తపోవనంలోగల శ్రీ చిన్మయ జగదీశ్వర ఆలయంలో వెంకటేశ్వస్వామి వారికి నిర్వహించిన మహా పుష్పయాగంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. గత మూడు సంవత్సరాలుగా కరోనా ఉద్రిక్తర పరిస్థితుల్లో ప్రజలు ఆర్థిక మానసిక శారీరక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారని వాటిని పారద్రోలి ప్రజల్లో ఉండే భయాన్ని మానసిక ప్రశాంతత కొరకు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిచండం అభినందనియమన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఆంథోనిరెడ్డి, శివశక్తి సాయి దేవాలయం ధర్మకర్త శ్రీరాములు, మనూరు నాగరాజుశర్మ, దంపతులు తదితరులు, నార్పల భగవద్గీత బృందం, వాసవి గోవింద భజన బృందం, చిన్మయ మిషన్‌సభ్యులు, కోదండ రామస్వామి, భజన బృందం, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అనంతరం అన్నప్రసాద వితరణ జరిగింది.

కెజిబివి పాఠశాలలో నాడు-నేడు పలు అభివృద్ధి పనులకు భూమి పూజ

కెజిబి పాఠశాలలో భూమి పూజ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే

తనకల్లు, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త : మండల కేంద్రంలో గల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో రూ.96 లక్షలతో మనబడి నాడునేడు పథకం కింద అడిషనల్ క్లాస్ రూమ్స్ నిర్మాణం, పలు అభివృద్ధి పనులకు కదిరి ఎమ్మెల్యే డా.పివి సిద్దారెడ్డి భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గౌరవ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా గల అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సౌకర్యార్థం ఆధునిక పనులతో కూడిన భశనాలను, మరుగుదొడ్లను అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. కార్పోరేట్ స్థాయి పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దడమే కాకుండా క్వాలిఫైడ్ ఉపాధ్యాయులతో నాణ్యమైనంత బోధన విద్యార్థులకు అందివ్వడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా అమ్మఒడి, జగనన్న గోరుముద్ద, విద్యాకానుక, విద్యాదీవెన, వసతి దీవెన, ఫీజు రీయెంబర్స్‌మెంట్ వంటి అనేకమైన పథకాలను తీసుకొచ్చి ప్రతి పేద విద్యార్థి విద్యను అభ్యసించే విధంగా చర్యలు చేపట్టారన్నారు. యావత్ దేశం మొత్తం రాష్ట్రం వైపు చూసే విధంగా జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి విద్య, వైద్యానికి ఇస్తున్నటువంటి ప్రాధాన్యత మునుపు ఎన్నడూ జరగలేదన్నారు. కావున ప్రతి ఒక్క విద్యార్థి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మధుసూధన్‌రెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ సుశీల, పాఠశాల ఎస్ఓ శ్రీలక్ష్మి, ఉపాధ్యాయులు, పాఠవాల సిబ్బంది, వైసీపీ నాయకులు శ్రీనివాసులునాయుడు, చిదానందరెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ రాందేవ్, సిద్దారెడ్డి, బాబాఫకృద్దీన్, రహంతుల్లా, జంగమరెడ్డి, శ:కర, రాజశేఖర్, పవన్‌కుమార్‌రెడ్డి, ఇటుక వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్యల నివారణ దినోత్సవం

- ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు సూచనలిచ్చిన ఎస్పీ

ప్రతిజ్ఞ చేయిస్తున్న ఎస్పీ

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త
ఆత్మహత్యల నివారణ దినోత్సవం పురస్కరించుకుని శనివారం అనంతపురం మెడికల్ కళాశాల ఆడిటోరియంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. తమకు ఎదురైన సమస్యలు పరిష్కారం కాలేదన,ఇ అనుకున్నది సాధజంచలేక పోయామని, ఉద్యోగం రాలేదనే కారణాలతో జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యలకు పాల్పడితే వ్యక్తిగతంగా ప్రాణాలు పోగొట్టుకోవడంతోపాటు ఆ కుటుంబాలు ఎలా చిన్నాభిన్నం అవుతాయో సవివరంగా అవగాహన చేశారు. బలవన్మరణాలకు వెళ్లకుండా పరిస్థితులను ఎలా అధిగమించాలి, కష్టాలు ఇబ్బందులు ఎదురైనపుడు మానసికంగా ఎలా దృఢంగా ఉండాలి, తదితర అంశాలపై పూసగుచ్చినట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.నీరజ మైరెడ్డి, ప్రొఫెసర్ డాక్టర్ వైద్యనాథ్‌శర్మ, అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడు, ఏఆర్ అదనపు ఎస్పీ హనుమంతు, అనంతపురం ఇన్‌చార్జ్ డిఎస్పీ ఆర్ల శ్రీనివాసులు, సిఐ రవిశంకర్‌రెడ్డి, శివరాముడు, కత్తి శ్రీనివాసులు, జాకీర్ హుస్సేన్, విజయభాస్కర్‌గౌడ్, మురళీధర్‌రెడ్డి, పలువురు ఎస్సైలు, మహిళా పోలీసు సిబ్బంది, గ్రామ/వార్డు సచివాలయాల మహిళా పోలీసులు, మెడికల్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ర్యాలీని ప్రారంభిస్తున్న ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

రాష్ట్ర అభివృద్ధి జగన్‌తోనే సాధ్యం

-టిడిపి కుట్ర, కుతంత్రాలు ప్రజలు గమనిస్తున్నారు -ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

కొత్తచెరువురూరల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త
రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి అభివృద్ధి బాటలో తీసుకెళుతుంటే టిడిపి వారు కుట్రలు, కుతంత్రాలతో అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారని, వీటన్నింటిని ప్రజలు గమనిస్తున్నారని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి తెలపారు. శనివారం మండల పరిధిలోని ఇరగంపల్లి, తిప్పాబట్లపల్లి గ్రామాలలో గడపగడప కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి అనంతపురం జిల్లా జడ్పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ ముఖ్యఅతిథిగా విచ్చేశారు. గడపగడప కార్యక్రమంలో ఇంటింటా తిరుగుతూ, ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, ప్రతి వ్యక్తికి వివరిస్తూ కార్యక్రమాన్ని ముందుకుసాగించారు. గ్రామాలలో ఎమ్మెల్యే, చైర్మన్‌లకు పూలవర్షం కురిపిస్తూ అడుగడుగునా నీరాజనం పలికారు. లబ్ధిదారులకు ఏఏ సంక్షేమ పథకాలు అందాయి? అర్హులై ఉండి అందని లబ్ధిదారులు ఎవరైనా ఉన్నారా? అన్న విషయాలను ప్రతి ఇంటా అడిగి తెలుసుకున్నారు. ముఖ్యమంత్రి జగన్ పేదల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడుతున్నారని, గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని, అయినా రాష్ట్రాన్ని సంక్షేమాన్ని జగన్ ఎక్కడా ఆపకుండా అభివృద్ధి బాటలో తీసుకెళుతున్నారన్నారు. ప్రజల నుండి వచ్చే అభిమానాన్ని చూసి ఓర్వ లేక టిడిపిపార్టీ దిగజారుడు ఆరోపణలకు దిగుతోందని, వీటిని ప్రజలు గమనిస్తున్నారని, వచ్చే ఎన్నికలలో కూడా రాష్ట్రంలో అత్యధిక అసెంబ్లీ స్థానాలు గెలవడమే కాక మరోసారి జగన్ ముఖ్యమంత్రిగా చూస్తారని వారు జోష్యం చెప్పారు. ప్రతి మండలంలో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, సచివాలయ వ్యవస్థ ద్వారా గ్రామాలలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అందుబాటులో ఉండే విధంగా సచివాలయ వ్యవస్థను తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నారేపల్లి జగన్మోహన్ రెడ్డి, ఎంపిపి గాయత్రి రెడ్డిప్పరెడ్డి, జడ్పిటిసి గంగాదేవి శంకర్, డిటి వెంకటరెడ్డి, ఎంపిడిఓ సిద్ధారెడ్డి, సర్పంచ్‌లు రాధ నాగరాజు, సంజీవరాయుడు, శ్రీనివాసులు, ఎంపిటిసి సాంబశివారెడ్డి, మాజీ సర్పంచ్ ఆది, జిల్లా అగ్రి అడ్వైజరీ బోర్డ్ చైర్మన్ ఆవుతాల రమణారెడ్డి, మండల వ్యవసాయసలహా మండలి ప్రమీల శ్యాంసుందర్ రెడ్డి నాయకులు వాల్మీకి పాదయాత్ర శంకర్, దాల్‌మిల్ సూరి, రెడ్డప్ప, సుబ్బారావు, బోయ ఎల్లప్ప, రామచంద్ర, పేయింటర్ కేశవ, గిరి, అంగడి సత్తి, సోమశేఖర్ రెడ్డి, బుల్లెట్ మధు తదితరులు పాల్గొన్నారు.

గడపగడపలో పాల్గొన్న ఎమ్మెల్యే, చైర్మన్

విద్యుత్ అధికారులపై మండిపడ్డ ఎమ్మెల్యే

రైతుల పట్ల నిర్లక్ష్యంగా విద్యుత్ అధికారులు వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి హెచ్చరించారు. శనివారం గడపగడప కార్యక్రమంలో భాగంగా తిప్పాబట్ల పల్లి గ్రామానికి చెందిన రైతు వెంకటరాముడు గత రెండు నెలలుగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మత్తులు చేపట్టాలని ఎఇ, లైన్‌మెన్‌కు ఎన్ని మార్లు ఫిర్యాదు చేసినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, దీంతో పంటలకు నీరు పెట్టుకోలేక ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి రైతులు తీసుకెళ్ళడంతో విద్యుత్ అదికారులను ఎమ్మెల్యే పిలిపించి మందలించారు. తక్షణమే సదరు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు మరమ్మత్తులు చేయించి విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాలని ఆదేశించారు.

పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం తరుపున పరామర్శించలేని దుస్థితి

- నీట మునిగి ఎవరికి చెప్పుకోవాలో తెలియక రైతుల ఆవేదన - మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

నీట మునిగిన పంటలను పరిశీలిస్తు రైతులను ఓదార్చుతున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు

కణేకల్లు, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త
గత పది రోజుల నుంచి ఎవడెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాతోపాటు కర్ణాటకలో కురిసిన అతి భారీ వర్షాలకు ప్రాజెక్టులు నిండి వేదవతిహగరి ప్రవహించడంతో రైతులు సాగు చేసిన వేలాదిఎకరాలు పంట నీట మునిగింది. ఈ విషయాన్ని తెలుసుకున్న మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు దెబ్బతిన్న పంట పొలాలను పరిశీలించారు. కణేకల్లు మండలం గరుడచెడు, తుమ్మిగనూరు గ్రామంలో నీట మునిగిన వరి, దెబ్బతిన్న వేరుశనగ, పత్తి పంటలను పరిశీలించారు. రైతుతో మాట్లాడి ఏ మేరకు పంట నష్టం వాటిల్లిందో వారిని అడిగి తెలుసుకున్నారు. నష్టపోయిన ప్రతి రైతుకు నష్ట పరిహారం అందేలా టిడిపి పార్టీ తరుపున ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిహారం అందేలా చూస్తామని రైతులకు భరోసా కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంట నష్టపోయిన రైతులను కనీసం ప్రభుత్వం తరుపున కనీసం పరామర్శించే దిక్కు కూడా లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. నష్టపోయిన రైతులను సంబంధిత అధికారులు వచ్చి పంట ఏ మేరకు నష్టపోయిందని విచారణ కూడా జరపలేదని దుస్థితిలో ప్రభుత్వ పాలన కొనసాగుతోందన్నారు. ఇంత బాధ్యత రాహిత్యంగా వ్యవహరించిన యంత్రాంగం ఎప్పుడు చూడలేదన్నారు. పాలకుల్లో చిత్తశుద్ధి లేకపోవడం వల్లే రైతులను గాలికి వదిలేశ్శారని ఎద్దేవా చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి నష్టపోయిన రైతులకు పరిహారం వచ్చేలా చూడాలని, లేని పక్షంలో నష్టపోయిన రైతుల తరుపున టీడీపీ పార్టీ పోరాటంచేయడానికి సిద్దంగా ఉందని హెచ్చరించారు. కాలవ శ్రీనివాసులుతోపాటు లాలెప్ప, ఆది, మరియప్ప, చంద్ర, సుదర్శన్, మజ్జు, చాంద్, వరుణ్, నాగరాజు, వెంకటేష్, ఆనంద్‌రెడ్డి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

17న ఛలో అమరావతి

- మూడు రాజధానుల బిల్లు రాష్ట్ర అసెంబ్లీలో వెంటనే ప్రవేశ పెట్టాలి- అసెంబ్లీ వద్ద నినాదాలు - మూడు రాజధానులకు రాష్ట్ర ప్రజల సంపూర్ణ మద్దతు - మూడు రాజధానుల కొరకు 719 రోజులు నిరాహార దీక్షలు చేస్తున్న బహుజన పరిరక్షణ సమితి- రాష్ట్ర అధ్యక్షులు గురునాథంకి సంపూర్ణ మద్దతు - వైఎస్ఆర్ సిపి నాయకులు, రైతు నాయకులు సిసి నారాయణరెడ్డి

అనంతపురం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త బ్యూరో
మూడు రాజధానుల బిల్లు రాష్ట్ర అసెంబ్లీలో వెంటనే ప్రవేశ పెట్టాలని, 17న ఛలో అమరావతి నిర్వహించనున్నట్లు, అందులో భాగంగా అసెంబ్లీ వద్ద నినాదాలు చేయనున్నట్లు, మూడు రాజధానులకు రాష్ట్ర ప్రజల సంపూర్ణ మద్దతు ఉందని, దీని కొరకు బహుజన పరిరక్షణ సమితి 719 రోజులు నిరాహార దీక్షలు చేస్తున్నారని వైఎస్ఆర్ సిపి నాయకులు, రైతు నాయకులు సిసి నారాయణరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన ప్రభాతవార్తతో మాట్లాడుతూ.. భారత రాజ్యాంగంలో సారవంతమైన డెల్టా భూములను ముంగారు బంగారు పంటలతో మూడు పంటలు పండే సారవంతమైన భూములను మినహాయించాలని అదే శించడమైన్నారు. 2013వ భూ సేకరణ చట్టంలో మూడు పంటలు పండే సారవంతమైన భూములను మినహాయించాలని కోరడమైనది. కేంద్రం నియమించిన శివరామకృష్ణ కమిటీ క్షుణ్ణంగా పరిశీలించి రైతాంగాన్ని 2013వ భూ సేకరణ చట్టాన్ని దృష్టిలో పెట్టుకుని అమరావతి ప్రాంతం రాజధానిగా ఏర్పాటు చేయుటకు అనుకూలము కాదని నివేదికనిచ్చిందన్నారు. బెజవాడ కనకదుర్గమ్మ సాక్షిగా అమరావతి ప్రాంత రైతు సోదరులు జగన్ ఇచ్చిన హామీ ఎవరి భూములు వారికి ఎంతో ఆనందంతో స్వీకరించి గత ఎన్నికలలో అత్యధిక మెజారిటీతోజగన్‌ను గెలిపించారు. జగన్ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం ఎవరి భూములు వారికి తిరిగి ఇచ్చి హామీని నిలుపుకొని బీదుగా మారి పిచ్చి మొక్కలు కంపచెట్లు కలిగిన భూములను ట్రాక్టరుతో 5 సార్లు దున్నించి వర్షం వస్తే విత్తనము వేసుకొనుటకు వీలు కల్పించి ఎవరి భూములు వారికి ఇచ్చి ఎకరాకు రూ.5వేలు రూపాయలు ఉచితంగా ఇవ్వాలని కోరుచున్నామన్నారు. కర్నూలు న్యాయరాజధాని కావాలన్న బిజెపి వారు ఏమైనారు..? అరటితోటలను కాల్చిన గత సిఎం రైతుల నుంచి బలవంతంగా వ్యవసాయ భూములను ల్యాండ్‌పూలింగ్ ద్వారా లాక్కొని రైతులకు అన్యాయం చేశారు. రాష్ట్ర హైకోర్టులో అసమ్మతి రైతులు వేసిన కేసులు ఎందుకు పరిషఱించలేదన్నారు. అసమ్మతి రైతులు హైకోర్టులో వేసిన కేసులు పరిష్కారం కాకుండానే అమరావతిలో రాజధాని నిర్మించాలని హైకోర్టు తీర్పు ఇవ్వడం ధర్మమా..? పవన్‌కళ్యాణ్ కాలి బూడిదైన అరటితోట రైతులను ఓదార్చుటకు పోయి రైతులను ఆదుకుంటాను. రాజధాని ఇక్కడ అవసరం లేదని పేర్కొన్నారు. మాట మార్చి రాజధాని ఇక్కడే కావాలని కోరుట ధర్మమా..? మొదట అమరావతి రాజధానిని వ్యతిరేకించిన సిపిఐ వారు (వీడియోకలదు) అమరావతి రాజధానిని ఇక్కడే కావాలని కోరుట ధర్మమా..? సిపిఎం వారు ఆత్మగౌరవాన్ని ఆదర్శంగా తీసుకుని తిరుపతిలో జరిగిన అఖిలపక్ష సమావేశమునకు గైర్హాజరై బిజెపి వారు ఉన్న సభలకు హాజరు కామని ఘంటాపథంగా తెలిజేశారు. సిపిఎం వారు కర్నూలు న్యాయరాజధాని కావాలని కోరుట అభినందనీయం. గత సిపిఎం ఏ మాత్రం అనుభవము లేని నారాయణ కమిటీ (జేబు కమిటీ)ని నియమించారన్నారు. తన సామాజిక వర్గానికి, అనుచర వర్గానికి, బంధువర్గానికి భూములు కొనుగోలు చేసిన తర్వాత అమరావతిని రాజధానిగా ప్రకటించడమే రాష్ట్ర ప్రజానీకం గమనించారన్నారు. గత సీపీఎం ఒకబ్రూటస్ (అమెరికాలో వెన్నుపోటుపొడిచన వారిని బ్రూటస్‌గా వ్యవహరిస్తారు) ప్రజా సంక్షేమాన్ని రాష్ట్ర అభివృద్ధిని ఆకాంక్షించి జగన్ నెలకు 1 రూపాయి నెలజీతం తీసుకుంటున్నారు. విశ్వ విఖ్యాత నట సార్వభౌములు ఆంధ్రరాష్ట్ర అందగాడు స్వర్గీయ ఎన్‌టి.రామారావు నెలకు 1 రూపాయి జీతం తీసుకుని ఆదర్శ మాజీ సీఎం అయినారు. 3 రాజధానులు కావాలని అకుంటిత దీక్షతో ఎండనక, వాననక, 719 రోజులు నిరాహ్యార దీక్షలు చేస్తున్నా బహుజన పరిరక్షణ సమితి నాయకులకు జిందాబాద్, జిందాబాద్ రాష్ట్ర సీపీఎం వెంటనే వారి కోరికలు నెరవేర్చాలని కోరుతున్నామని వైఎస్ఆర్ సిపి నాయకులు, రైతు నాయకులు సిసి నారాయణరెడ్డి పేర్కొన్నారు.


వైఎస్ఆర్ సిపి నాయకులు, రైతు నాయకులు సిసి నారాయణరెడి

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరి కృషి అవసరం

- జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయిజిల్లా (వైద్యం), సెప్టెంబరన 10, ప్రభాతవార్త
ప్రస్తుత పరిస్థితులలో పర్యావరణ పరిరక్షణ కొకు ప్రతి ఒక్కరూ కృషి చేయడం ఎంతో అవసరమని శ్రీసత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ పేర్కొన్నారు. శనివారం స్థానిక కలెక్టర్ కార్యాలయం ఆవరణంలో జిల్లా కలెక్టర్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అందరి సహకారంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమౌతుందని, నివాస, కార్యాలయ పరిసరాల్లో పచ్చదనాన్ని పెంపొందించి భవిష్యత్ తరాలకు మంచి పర్యావరణాన్ని అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కావున ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కలిగి ఉండాలని, అందుబాటులో ఉన్న ప్రకృతి వనరులను కలుషితం కాకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ వెంకటరామిరెడ్డి, ఫారెస్ట్ అధికారులు, సిబ్బ